Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 24-9-42 * No. 163

315459

గవర్నరుజనరలు కార్యవర్గసభ్యులు సలహాదారులుమాత్రమే

కార్యవిధానము నిర్ణయించు అధికారము గవర్నరు జనరలుది

క్రిప్సు సూచన లేతుదిమాట

స్టేట్‌కౌన్సిలులో ప్రభుత్వసభ్యుని ప్రకటన

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:—

రాజప్రతినిధి కార్యవర్గ సభ్యుల అధికారముల విషయమై నేడు స్టేట్‌కౌన్సిలులో సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారు బయటబెట్టిన విషయములు లాబీలలో అసహనమునకు హేళనకు గురియయ్యెను.

పండిత కుంజ్రూగారి ప్రశ్న

శ్రీకుంజ్రూ, మున్నగువారి ప్రశ్నలకు సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారిచ్చిన ప్రత్యుత్తరములవల్ల మూడువిషయములు స్పష్టమైనవి మొదటిది, రాజ్యాంగవిధానమునకు సంబంధించిన కార్యపద్ధతులను నిర్ణయించుఅధికారము యింకను గవర్నరు జనరలు, బ్రిటిషు ప్రభుత్వమువారి క్రిందనే యున్నది. ఇందు విషయమై రాజప్రతినిధి కార్యవర్గమున కెట్టి అధికారము లేదు. రాజప్రతినిధి కోరుచో కార్యవర్గమువారు తమ అభిప్రాయ మొసంగవచ్చును.

గవర్నరు జనరలు నిర్ణయించు కార్యవిధానమును మార్చుటకై కార్యవర్గమువారు సలహా నివ్వ వీలగునా? అనుప్రశ్నకు ప్రత్యుత్తరము లేదు.

రెండవది, ఈకార్య విధానమును మార్చించుటకు భారతసభ్యు లెట్టి ప్రయత్నములైనను చేయదలచుచో, అట్టి ప్రయత్నములు వారు వ్యక్తిపరముగా చేయవీలగునుగాని, గవర్నరు జనరలు-ఇన్-కౌన్సిలు ద్వారా చేయ వీలులేదనిగూడ స్పష్టమైనది.

మూడవది, భారతదేశములో 5 డొమినియనులుండవలెనని యిటీవల అధిఘురులో సర్ ఫిరోజ్ ఖాన్ నూనుగారు నిర్వచించిన పద్ధతినిగూర్చి చెప్పుచు బాజ్‌పేనుగారు అసంగతముగా మాట్లాడిరి. సర్ ఫిరోజ్ ఖాన్ నూన్‌గారు వ్యక్తిపరముగా నట్టి సూచనలుగావించెనని ఆయన చెప్పెను. కాని రాజ్యాంగ సంబంధమగు విషయములలో ప్రభుత్వ సభ్యులు తమ స్వకీయాభిప్రాయములను బహిరంగముగా తెలుపవచ్చునా యను ప్రశ్నకు ప్రభుత్వ ప్రతినిధులు ప్రత్యుత్తర మొసంగకపోయిరి. 'నూనుగారి కొక పద్ధతి, ఇతరులకు మరియొకపద్ధతియా అని లాబీలో నొక సభ్యుడు వాపోవ్రచెను.

అధికారమున్నకై ప్రాకులాట

(అసోసియేటెడ్ ప్రెస్)

సప్రూగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ ఉస్మాన్‌గారిట్లు చెప్పిరి.

స్వాతంత్ర్య మొసంగుచో మనఃపూర్తిగా తోడ్పడెద మని కాంగ్రెస్‌వారు గావించి యుండిన సూచనను కాంగ్రెస్ నాయకుల అరెస్టుకు పూర్వము ప్రభుత్వమువారు విచారించిరి. నిజముగా వీ పార్టీ గూడ మనఃపూర్తిగా తోడ్పడదల చుటలేదు. తమకు అధికారము కావలెనని ప్రతిపార్టీ ప్రయత్నించుచున్నది.

క్రిప్సు సూచనలే తుదిమాట

తాత్కాలిక ప్రభుత్వ స్థాపనకై ప్రభుత్వమువారు రాయబారము ప్రారంభింపచలచుచున్నారా? అను ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు సర్. ఉస్మాన్ గారిట్లు చెప్పిరి:

ఈ విషయము ముఖ్యముగా గవర్నరు జనరలుకు, బ్రిటిషు ప్రభుత్వమువారికి సంబంధించినదై యున్నది. బ్రిటిషుప్రధాని చెప్పినట్లు, సర్ స్టాఫర్డుక్రిప్సు సూచనలకు ఆధారభూతమగు సిద్ధాంతములను అమలు చేయుటే బ్రిటిషుప్రభుత్వముయొక్కయు, బ్రిటిషు పార్లమెంటు యొక్కయు 'నిష్కర్షయైన కార్యవిధాన మని' గ్రహింపవలెను. క్రిప్సు సూచనలను పూర్తిగా అమలుచేయ నభిప్రాయమే యింకను బ్రిటిషు ప్రభుత్వమువారికి కలదు.

కార్యవర్గసభ్యులఅధికారములు

గవర్నరు జనరలు కోరినప్పుడే గవర్నరు జనరల్ కార్యవర్గ సభ్యులు సలహానిత్తురని అనుబంధ ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ ఉస్మాన్ గారు చెప్పిరి.

పండిత కుంజ్రూ: రాజ్యాంగ సమస్యను కార్యవర్గములో చర్చకు దెచ్చుటకు మీకు స్వాతంత్ర్యము కలదా?

సర్ ఉస్మాన్: గవర్నరు జనరలు కార్యవర్గమువారి సలహా కోరినప్పుడే సదరు కార్యవర్గమువా రాయనకు సలహానిత్తురు.

సర్ ఫిరోజ్‌ఖాన్ సూచన

సర్ ఫిరోజ్ ఖాన్ నూనుగారు అధిఘురులో చేసిన ఉపన్యాసము విషయమై మర్‌యొక్క ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు, "నా అభిప్రాయము తెలుపవలెనని గౌరవనీయసభ్యు డడుగుచున్నాడు. కాని ఒక్క మాట మాత్రము చెప్పవచ్చును. సర్ ఫిరోజ్ ఖాను తన స్వతఅభిప్రాయము వెలిబుచ్చెను. ఈ అభిప్రాయ ప్రకటనకు ప్రభుత్వమువారు బాధ్యులుకారు. సర్ ఫిరోజ్‌గారి స్కీముకు ప్రభుత్వమువారు కట్టువడి గూడ యుండలేదు' అని ఉస్మాన్ గారు చెప్పిరి.

అత్యాచారముల విషయమై విచారణ

ఇటీవల జరిగిన అల్లరులలో ప్రభుత్వమువారు అవసరమైన దానికంటె యెక్కువ బలప్రయోగము గావించిన విషయమై విచారణ చేయించుట సమంజసమని ఒకసభ్యుడు సూచింపగా అధికారులు అవసరమైనదానికంటె యెక్కువ బలప్రయోగము గావించిరని తలచుటకు బలీయమగు కారణము లేమియు లేవని సర్ ఉస్మాన్‌గారనిరి.

పత్రికల విషయమై ప్రభుత్వ వైఖరి

'ప్రెస్ అడ్వైజింగు'విషయమై నిర్ణయించిన క్రొత్తపద్ధతినిగూర్చి సభ్యులు వేసిన అనుబంధ ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగుచు 'బాంబాయిలో జరుగనున్న పత్రికాసంపాదకుల సభ తీర్మానములు గావించు వరకు రాష్ట్రీయ ప్రభుత్వములు ఆగవలెననియు, అంతవరకు క్రొత్త పద్ధతిని అమలుచేయవలదనియు ఇండియా ప్రభుత్వమువారు రాష్ట్రీయ ప్రభుత్వములకు సలహానొసంగ సిద్ధముగా లేరు' అని ఉస్మాన్‌గారు చెప్పిరి.

యుద్ధములో భారతసైన్య నష్టము

యుద్ధములో నష్టమైన భారత సైనికుల సంఖ్యలన్ను తెలియజేయుచు డిఫెన్సు డిపార్టుమెంటు కార్యదర్శి యిట్లు చెప్పెను:—

మరణించిన వారి మొత్తము 2096, గాయపడినవారి సంఖ్య 8521, యుద్ధఖైదీలసంఖ్య 84,833. మొత్తము 98,388. శత్రువునుండి అధికారరీత్యా తేలిన సంఖ్యలనే ఖైదీల సంఖ్యలో చేర్చుచున్నాము. అధికారరీత్యా శత్రువునుండి సంగతులు తెలియని వారిని 'కనబడనివారి క్రింద' చేర్చుచున్నాము.

ఈజిప్టు మరణములు 605, గాయపడినవారు 2275, కనబడనివారు 12,158, ఖైదీలు 2475.

సూడాను, ఎరిత్రియా; మరణములు 608, గాయపడినవారు 3943, కనబడనివారు 7, ఖైదీ 1.

పాలస్తీనా, సిరియా: మరణములు 81, గాయపడినవారు 282, కనబడనివా రెవ్వరు లేరు, ఖైదీలు లేరు.

ఇరాక్, ఇరాన్: మరణములు 59, గాయపడినవారు 89, కనబడనివారు 4, ఖైదీలు లేరు.

సోమాలీలాండు: మరణములు 9, గాయపడినవారు 28, కనబడనివారు, ఖైదీలు లేరు.

ఫ్రాంసు, బ్రిటెను: మరణములు 9, గాయపడినవారు 8, కనబడనివారు లేరు ఖైదీలు 327.

బర్మా: మరణములు 417, గాయపడినవారు 1,178, కనబడనివారు 3,327 ఖైదీ 1.

సముద్రములో: మరణములు 4, గాయపడినవారు 1. కనబడనివారెవ్వరు లేరు. ఖైదీలు 118.

మలయా: మరణములు 208, గాయపడినవారు 721, కనబడనివారు బాదాపు 70 వేలు ఖైదీలు 16.

హాంకాంగు: మరణించినవారు లేరు, గాయపడినవా డొకడు. కనబడనివారిసంఖ్య 4187. ఖైదీలులేరు.

భారత విమానబలము

బాలా రామశరణదాసు ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు జనరల్ హార్‌ట్లీగారిట్లు చెప్పిరి:—

భారత విమానబలములో నిప్పుడు 4 దళములు (స్క్వాడ్రనులు) కలవు. ఒకదానిలో సగము భారతీయులు. సగము బ్రిటిష్‌వారునై యున్నారు. తీరసంరక్షణకు 5 దళములు కలవు. భారత విమానదళములలో కింస్టు ఇండియన్ కమిషన్డు ఆఫీసర్లెవ్వరు లేరు. నల్గురు ఇండియన్ కమిషన్డు ఆఫీసర్లు, నలుగురు స్క్వాడ్రన్ అడ్జుటెంట్లు కలరు. వీరు గాక, తీరరక్షణదళములలో 4 గురు అడ్జుటెంట్లు కలరు.

భారత సైనికాధికారుల జీతముల హెచ్చింపు

ఇండియన్ కమిషన్డుఆఫీసర్లయొక్కయు ఇతర సైనికులయొక్కయు జీతములను వృద్ధి చేయువిషయము ఇండియా ప్రభుత్వమువారాలోచించుచున్నారని జనరల్ హార్‌ట్లీగారు చెప్పిరి.

బ్రిటిషువాలంటీర్ల ఖర్చులు

భారతదేశములో నిప్పు చల్లార్చు ప్రతిష్ఠాపనలకు సలహానిచ్చుటకై బ్రిటెను నుండి కొంతమంది వాలంటీర్లను రప్పించిరి. ఈఆఫీసర్లసలహా నెవ్వరునైకొనుచున్నారో వారే సదరు ఆఫీసర్ల ఖర్చు భరించవలెనని జ్వాలాప్రసాద్ శ్రీవత్సవగారు చెప్పిరి.

పట్టును కండెలుగాచుట్టు యేర్పాట్లు

డిఫెన్సుశాఖకార్యదర్శి యిట్లుచెప్పెను:- మద్రాసు, బెంగాలు, మైసూర్లలో పట్టును కండెలుగా చుట్టుటకై 2466 క్రొత్తపట్టుగూనల నేర్పాటుచేయుటకు ప్రభుత్వమువా రంగీకరించిరి. ఆయా ప్రభుత్వములవారు, పట్టు పారిశ్రామికులును కలిసి ఈ క్రొత్తగూన లేర్పరుతురు. ఇందువలన యిప్పటికంటె 7,60,000 పౌనుల పట్టును కండెలుగా చుట్టవచ్చును. భారతదేశములో ఉపయోగము కాగా మిగిలిన పట్టునంతటిని ప్రభుత్వమువారు కొనెదరు. ఈ స్కీముకు 7 కక్షులు ఖర్చగును. ఈ ఖర్చును బ్రిటిషుప్రభుత్వమువారు భరింతురు.

(అ. ప్రె.)

స్టేటుకౌన్సిలులో హున్సేను ఇమాంగారి తీర్మానము

ఢిల్లీ, సెప్టెంబరు 22:—

యుద్ధనిర్వహణ కార్యములను, భారతదేశ రక్షణకార్యములను సక్రమముగ జరుపుటకై అన్నిపక్షముల ప్రతినిధులతో కూడిన ప్రభుత్వవర్గములు కేంద్రమునందును వివిధ రాష్ట్రములందును ఏర్పడవలెనని స్టేటు కౌన్సిలు సభలో ఒక తీర్మాన ముపపాదింప హున్సేను ఇమాంగారు నోటీసు ఇచ్చియున్నారు.

ఖాక్సారులపై నిషేధం రద్దు

ఢిల్లీ అసెంబ్లీసభలో తీర్మానం ఆమోదింపబడుట

ఢిల్లీ, సెప్టెంబరు 23:—

ఢిల్లీ అసెంబ్లీసభలో నేడు సర్. రజా ఆలీ గారు యీ క్రింది తీర్మానమును ప్రతిపాదించిరి.

"కాక్సారు ఉత్సవముపై నిషేధమును తొలగించవలెను. అల్లామా మష్రికియొక్క స్వేచ్ఛా స్వాతంత్ర్యమును నిరోధించుచు అమలుపరచబడిన ఉత్తరువులను రద్దుచేయవలెను. 1818 సంవత్సరం 3 రెగ్యులేషను ప్రకారంగానగాని, ఇండియా డిఫెన్సు ఆర్డరూల్సు ప్రకారంగానగాని, నిర్బంధింపబడిన కాక్సారు లందరను వెంటనే విడుదల చేయవలెను అని యీ సభవారు గవర్నరు జనరలును కోరుచున్నారు"

ఈ తీర్మానము వోట్లు లేకుండానే సభలో ఆమోదింపబడెను.

అడ్జరను మెంటు తీర్మానం

ఢిల్లీ, సెప్టెంబరు 23:—

నేటిదినం భారతశాసనసభలో బ్రిటిషు దక్షిణాఫ్రికాలో దర్బనుసిటీ మ్యునిసిపలు కవున్సిలువారు అచటి భారతీయుల భూములను తీసికొని యూరోపియనులకు, ఇండ్లస్థలాలుగా యిచ్చుటకు తీర్మానించి యుండిరను విషయమై అధిక్షేపించు గోవింద దేశముఖుగారి అడ్జర్నమెంటు తీర్మానమును అగ్రగణ్యులు అంగీకరించెను.

ఈ తీర్మానమును నేను ప్రతిపాదించవలంచుకోలేదు. కాని ఖండాంతర భారతీయుల వ్యవహార శాఖాసభ్యుడు యిటువంటి అక్రమభూవశీకరణమును నివారించుటకు తగిన చర్యలను జరుపగోరుచున్నాను.

ఈస్టుయిండియా రైలుమార్గం భంగము

చటోపాధ్యాయగారి ప్రశ్నకు రహదారీ శాఖా మెంబరగు సర్ ఎడ్వర్డు బెంథాలుగారిట్లు చెప్పిరి:—

ఈస్టుయిండియా రైలుమార్గం మీద రాకపోకలింకా సరిగా జరుగుటలేదు. రైల్వేల సంరక్షణ విషయంలో రాష్ట్రీయప్రభుత్వాల సహాయం కావలసి యున్నది. ఆవిషయమై ఆలోచన జరుగుచున్నది.

డి. పి. డబ్లియు కంట్రాక్టర్లు

సెంట్రలుపబ్లికువర్క్సు డిపార్టుమెంటువారు ఆమోదించిన కంట్రాక్టర్లు, 1, 171 మందికలరు. వీరిలో నిమ్నజాతులెందరో చెప్పజాలము. హిందువులపేర్లున్న నిమ్నజాతులపేర్లున్ను భేదంలేకుండా ఉంటాయి (సభలో నవ్వు).

మైత్రాగారి ప్రశ్న:—సాంఘికమత విభేదాలుకంట్రాక్టర్ల విషయంలోను సామానులను కొనుట విషయంలోను అనుసరింపబడుచున్నవా? ఉదాహరణంగా సుహమ్మదీయులు, తయారుచేసిన ఇటుకలనుమాత్రమే కొనవలెననే నియమాలున్నవా? (సభలో నవ్వు)

జవాబు లేదు. (అ. ప్రె.)

బర్మా-యునాన్ సరిహద్దులు

జపాను క్రొత్త సేనల సమీకరణము

చుంకింగ్, సెప్టెంబరు 23:—

జపాను సేనలు సుమారొక డివిజను బర్మా సరిహద్దుల నుంచి పశ్చిమ చైనాలోకి మళ్లుతున్నవని మంగళవారము రాత్రి చైనాప్రతినిధి వొకరు చెప్పారు. ఈ సైన్యము యునాన్ రాష్ట్రములోని పోహాన్ నగరానికి దక్షిణముగా నాంటింగ్ నదిపైన వుండే ఫంగ్‌కాంగ్‌కు బయలుదేరి వెళ్లుతున్నవి. జపానువారు బర్మాను జయించింది మొదలు బర్మా - యునాన్ పొలిమేరల్లో విశేష మేమీ లేకుండెను. కాని, ఇటీవలనే జపానీయులు ఈ ప్రదేశములో సేనలను సమకూర్చారు. ఇండోచైనా నుంచి సాల్వీన్ నదిమీదుగా ఉత్తర దిశకు వెళ్లుతున్న జపాను పటాలము వొకటి పిమున్నా చేరింది.

వాగ్దానముల ఉపసంహరణము

క్రిప్సు రాయబారములు భగ్నమగుటకు కారణము

లూయి ఫిషరుగారి ప్రకటన

న్యూయార్కు, సెప్టెం 18:—

సర్ స్టాఫర్డు క్రిప్సుగారు భారతీయులకు ప్రథమమున కొన్ని వాగ్దానములను గావించిరనియు అటుపిమ్మట వాటిని ఉపసంహరించుకొనిరనియు క్రిప్సు రాయబారములు భగ్నమగుటకు ఇదియే కారణమనియు అమెరికాలో ప్రకటింపబడు నేమను పత్రికలో లూయిఫిషరుగారు వ్రాయుచున్నారు. తన వాదమును రుజువుచేయుటకై సర్ స్టాఫర్డుక్రిప్సుగారికి మవులానా అజదుగారు వ్రాసిన లేఖ నుండి కొన్ని భాగములను వారుదాహరించిరి.

క్రిప్సుగారికి అజదుగారు తమ లేఖలో ఇట్లు వ్రాసియుండిరి:— ప్రథమమున జరిగిన సంభాషణలలో మీరు మాకు కొన్నివాగ్దానములు చేసియుండిరి. ఇప్పుడు అట్టి వాగ్దానములు చేయలేదనియు అమాటలకు ఆఅర్థము లేదనియు మీరు చెప్పుచున్నారు.

నూతనముగ ఏర్పడు జాతీయ ప్రభుత్వం సమష్టిబాధ్యతగల మంత్రివర్గముగ నుండగలదనియు, ఇంగ్లాండులో రాజువలె భారతదేశంలో రాజప్రతినిధియుండుననియు మీరు మాకు చెప్పియుండిరి.

ప్రస్తుతము ఇండియాకార్యదర్శి కార్యాలయమును గురించి నేను కొన్ని వివరములు తెలుపగ ఆశ్చర్యమును ప్రకటించి ఈవివరములు తెలియవని మీరు చెప్పియుండిరి. డొమినియను ఆఫీసులో ఇండియా ఆఫీసును చేర్చుట సరియగు పద్ధతియని కూడ మీరు అభిప్రాయం తెలిపిరి.

అప్పుడు మీరు చెప్పినమాటలన్నియు నేడు మృగ్యమైనట్లు తోచుచున్నది.

రాజీ రాయబారములు భగ్నమగుటకు ఇదియే కారణమని కాంగ్రెసువారు బ్రిటిషు మిలిటరి అధికారులు కొందరు ప్రకటించిన అభిప్రాయములను కూడ ఫిషరుగారు దాహరించిరి.

[పైన ప్రకటింపబడిన వార్త రూటరు వార్త. కాని ఈవార్త సిలోను పత్రికలకు పంపబడినదిగాని భారతదేశం పత్రికలకు పంపబడలేదు.

అంటా నారివో

బ్రిటను స్వాధీనమైనది

మడగాస్కరు యుద్ధవిశేషాలు

లండన్, సెప్టెంబరు 23:—

మెడగాస్కర్ దీవి ముఖ్యపట్టణమైన అంటానారివోను బ్రిటిషుసైన్యాలు వశపరచుకున్నవి. నేటి సాయంత్రము అంటానారివో రేడియో కార్యక్రమం జరుగుతూ వుండగా మధ్య నొక గొంతుక ఇలా పలికింది. "బ్రిటిషు అధికారి మాట్లాడేడు. ఇవాళ సాయంత్రం 5 గంటలకు బ్రిటిషు సేనలు అంటానారివోలో ప్రవేశించాయి. అంతా శాంతంగా వుంది. అంతే."

ప్రెంచినిరోధం అంతమైనట్టే

బ్రిటిషువారు అంటానారివోను ఆక్రమించుకోటంతో మెడగాస్కర్‌లో విషీ ఫ్రెంచి నిరోధం ముగిసినట్టే నని శాయిటర్ యుద్ధవిలేఖరి వ్రాస్తున్నాడు. మెడగాస్కరుకు ఉత్తరదిక్కునవుండే నాకాశ్రయాలు గత మేనెలలో ఆక్రమింపబడినవి. విషీ ప్రభుత్వాధికారం కిందవుండే తక్కిన మెడగాస్కర్ ప్రాంతాలలో సెప్టెంబరు 10 తేదీ బ్రిటిషు సేనలు దిగినవి. స్వల్పమైన నిరోధం కలిగినప్పటికీ మెడగాస్కర్ దేవులకు అతిరాజ్యాల నుంచి, ముఖ్యంగా జపానుభయం లేకుండా చేయగలందులకై బ్రిటిషు సేనలు క్రమంగా ముఖ్యపట్టణాన్ని ఆక్రమించుకోటానికి ప్రయత్నించినవి. మాజుంగా దేవులో గొప్ప నౌకాదళానికి ఆశ్రయ మివ్వజాలిన మంచి హార్బరున్నది. అంటానారివోకు మజుంగా ముఖద్వారం. ఈ మజుంగా బ్రిటిషువారికి దక్కింది. డియాగో సూరెజ్‌కు 120 మైళ్లలోవున్న అంబజా ఇంతకంటె చిన్నదేవు. ఇదికూడా బ్రిటిషువారి వశమైంది. వీటితరువాత చాలా ముఖ్యమైనది. నైరృతితీరంలో వుండే మొరాండావా కూడా బ్రిటిషువారికే దక్కుదల. ముఖ్యపట్టణానికి 500 మైళ్లలో తూర్పుతీరంలో వున్న టమాటవికూడా బ్రిటిషువారి వశమైంది. అంటానారివో 1895 సెప్టెంబరు 10 వ తేది ఫ్రెంచివారి స్వాధీనమైంది. దానితో మెడగాస్కర్‌దీవి అంతా ఫ్రెంచివారి సంరక్షణక్రిందికి వచ్చింది.

శ్రీ. ఆర్. యస్ రాయికరు అరెస్టు

నాగపూరు, సెప్టెంబరు 24:—

రాష్ట్రీయకార్మికసంఘాధ్యక్షులగు ఆర్. యస్. రాయికరుగారిని నిన్నరాత్రి పోలీసువారు అరెస్టుచేసి నాగపూరు సెంట్రలు జైలుకు తీసుకొనిపోయిరి. (అ. ప్రె.)

(3-వ పేజి చూడుడు)

తాత్కాలిక ప్రభుత్వం

డా॥ లతీపుగారి స్కీము

అవష్టంభనకారణములు-వాటిని తొలగించుటకు సూచనలు

ఢిల్లీ, సెప్టెంబరు 23:—

సావర్కరుగారు ప్రకటించిన సర్కులరు వుత్తరమునకు ప్రత్యుత్తరముగా డా॥ అబ్దులు లతీపుగారు మహాసభ వర్కింగు ప్రెసిడెంటు డాక్టరు శ్యామప్రసాదముఖర్జీగారి కొక వుత్తరము నువ్రాశారు. సెంటరులోను రాష్ట్రాలలోను తాత్కాలికముగా ప్రజాప్రభుత్వముల నేర్పరచుటకు వీరిపుడి లేఖలో వక కొత్త పద్ధతిని సూచించారు. ఢిల్లీలో భారతీయ అసెంబ్లీ సభ్యులు కొందరు కొన్ని రోజుల నుంచి రాజకీయములను గురించి చర్చించుటకు లతీపుగారి ప్రోత్సాహమే ముఖ్యకారణము. ఈ చర్చలకు వీరే ప్రారంభికులు. ఈలేఖలో వీరిలాగ వ్రాశారు.

అవష్టంభన కారణము

"ఇండియాలో ప్రాముఖ్యతగల రాజకీయ పార్టీల నాయకులు ప్రస్తుతమునకు సంబంధించిన నిర్ధారణయైన సమస్యలను గురించి ఆలోచించుటకు బదులుగా నిర్ధారణలేని భావికాలపు సమస్యలకే అధికమైన ప్రాముఖ్యత నిచ్చారు. ఇప్పుడు దేశంలో యేర్పడ్డ అవష్టంభనమునకు యిదే ప్రధాన కారణమని తోస్తున్నది.

"ఇండియా స్వతంత్రదేశ మని బ్రిటను దొరతనమువారు యిప్పుడే వెంటనే ప్రకటిస్తేగాని యిండియాలో తాత్కాలికముగా ప్రజాప్రభుత్వము నేర్పరచుటకు వీలులేదు"అని కాంగ్రెసువారున్ను మహాసభవారున్ను కూడా పట్టుదలతో చెబుతున్నారు.

"ఇండియా స్వతంత్రదేశ మని ప్రకటించుటతోపాటు స్వతంత్రమైన పాకిస్థానుకు ముస్లిములకు హక్కువున్నదనికూడా ప్రకటించవలెను" అని ముస్లింలీగువారు పట్టుపడుతున్నారు.

యుద్ధము ముగిసేవరకున్ను యిండియా స్వాతంత్ర్యమును గురించిన ప్రశ్నను నిలిపివుంచవలెనని బ్రిటను దొరతనమువారు నిశ్చయించుటకు యీరీతిగా కాంగ్రెసు,మహాసభ ముస్లిములీగు పార్టీల పట్టుదలలే సహాయకములైనాయి.

భావిస్థితిని గురించి యీ మూడు పార్టీలవారున్ను తమ పట్టుదరను వదలుకొనే వరకున్ను ఇండియాలో రాజకీయములలో కలిగిన అవష్టంభనము తొలగదు.

వివిధపార్టీలకు హితము

యుద్ధ పరిస్థితులు మిత్రమండలికి అనుకూలముగా మారేవరకున్ను యీ పార్టీలవారు తమ హక్కులకు సంబంధించిన ప్రకటనను గురించి అత్యధికమైన పట్టుదలను చూపగూడదు. అప్పటికి బ్రిటిషువారికి యుద్ధసంబంధమైన ఆందోళనము చాలావరకు తగ్గిపోతుంది. అప్పటివరకున్ను భారత స్వాతంత్ర్య సమస్యను యీ పార్టీలవారు నిలిపియుంచిన యడల యిండియాలో తాత్కాలికముగా ప్రజాప్రభుత్వము నేర్పరుచుటను గురించి అన్నిపార్టీలకున్ను త్వరలోనే సమాధానము కుదరకపోవుటకు కారణమేమిన్ని కనబడదు. అన్ని పార్టీలవారున్ను కలిసి తాత్కాలిక ప్రభుత్వమునేర్పరుచుటకునిశ్చయించినయడల యేకీయులందరూకూడా మనఃపూర్వకముగా దేశరక్షణకు పూనుకొనేలాగు వీరు చేయగలుగుటకున్ను యీరీతిగా మిత్రమండలికి విజయమును సమకూర్చుటకున్ను ముఖ్యావసరమైన అధికారమును లేక బాధ్యతను ప్రజాప్రతినిధులకు వశపరుచుటకు వివేకముగల యే బ్రిటను దొరతనమున్ను కూడా తిరస్కరించజాలదు.

గాంధీజీని కలుసుకొనుటకు మళ్లీ ప్రయత్నించవలెను

తాము కోరినరీతిగా బ్రిటను దొరతనం వారిప్పుడే ప్రకటనలను చేయవలెనని కాం

పండిత కుంజ్రూగారి ప్రశ్న

శ్రీకుంజ్రూ,మున్నగువారిప్రశ్నలకు సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారిచ్చిన ప్రత్యుత్తరములవల్ల మూడువిషయములు స్పష్టమైనవి మొదటిది, రాజ్యాంగవిధానమునకు సంబంధించిన కార్యపద్ధతులను నిర్ణయించుఅధికారము యింకను గవర్నరు జనరలు, బ్రిటిషు ప్రభుత్వమువారి క్రిందనే యున్నది. ఇందు విషయమై రాజప్రతినిధి కార్యవర్గమున కెట్టి అధికారము లేదు. రాజప్రతినిధి కోరుచో కార్యవర్గమువారు తమ అభిప్రాయ మొసంగవచ్చును.

గవర్నరు జనరలు నిర్ణయించు కార్యవిధానమును మార్చుటకై కార్యవర్గమువారు సలహా నివ్వ వీలగునా? అనుప్రశ్నకు ప్రత్యుత్తరము లేదు.

రెండవది, ఈకార్య విధానమును మార్చించుటకు భారతసభ్యు లెట్టి ప్రయత్నములైనను చేయదలచుచో, అట్టి ప్రయత్నములు వారు వ్యక్తిపరముగా చేయవీలగునుగాని, గవర్నరు జనరలు-ఇన్-కౌన్సిలు ద్వారా చేయ వీలులేదనిగూడ స్పష్టమైనది.

మూడవది, భారతదేశములో 5 డొమినియనులుండవలెనని యిటీవల అధిఘురులో సర్ ఫిరోజ్ ఖాన్ నూనుగారు నిర్వచించిన పద్ధతినిగూర్చి చెప్పుచు బాజ్‌పేనుగారు అసంగతముగా మాట్లాడిరి. సర్ ఫిరోజ్ ఖాన్ నూన్‌గారు వ్యక్తిపరముగా నట్టి సూచనలుగావించెనని ఆయన చెప్పెను. కాని రాజ్యాంగ సంబంధమగు విషయములలో ప్రభుత్వ సభ్యులు తమ స్వకీయాభిప్రాయములను బహిరంగముగా తెలుపవచ్చునా యను ప్రశ్నకు ప్రభుత్వ ప్రతినిధులు ప్రత్యుత్తర మొసంగకపోయిరి. 'నూనుగారి కొక పద్ధతి, ఇతరులకు మరియొకపద్ధతియా అని లాబీలో నొక సభ్యుడు వాపోవ్రచెను.

అధికారమున్నకై ప్రాకులాట

(అసోసియేటెడ్ ప్రెస్)

సప్రూగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ ఉస్మాన్‌గారిట్లు చెప్పిరి.

స్వాతంత్ర్య మొసంగుచో మనఃపూర్తిగా తోడ్పడెద మని కాంగ్రెస్‌వారు గావించి యుండిన సూచనను కాంగ్రెస్ నాయకుల అరెస్టుకు పూర్వము ప్రభుత్వమువారు విచారించిరి. నిజముగా వీ పార్టీ గూడ మనఃపూర్తిగా తోడ్పడదలచుటలేదు. తమకు అధికారము కావలెనని ప్రతిపార్టీ ప్రయత్నించుచున్నది.

క్రిప్సు సూచనలే తుదిమాట

తాత్కాలిక ప్రభుత్వ స్థాపనకై ప్రభుత్వమువారు రాయబారము ప్రారంభింపచలచుచున్నారా? అను ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు సర్. ఉస్మాన్ గారిట్లు చెప్పిరి:

ఈ విషయము ముఖ్యముగా గవర్నరు జనరలుకు, బ్రిటిషు ప్రభుత్వమువారికి సం

చార్‌మినార్ పాలిషు ముక్కోటిప్రశస్తమైనది

FRENCH POLISH
FOR POLISHING FURNITURE
MADE FROM DENTURED SPIRIT
SIMPLEX
CHARMINAR BRAND
REGD. MANUFACTURED BY E. P. CO
TRADE MARK
SIMPLEX D.

నైజాము డొమినియనులకు సోల్ యేజంట్లు
నైజాం ట్రేడింగ్ యేజన్సీస్, 61, జేమ్సుస్ట్రీట్, సికింద్రాబాద్.

మీరేల పడుచు దనముగా నుండగూడదు!

మీరు మామూలుగా యున్న దానికన్న మంచి పడుచుదనములో పలె కాన్పింప గల్గుదురు. మీరు ప్రతిరాత్రి రెండు బైల్ బీన్సును సేవించవలెనను దివ్యమైన సూత్రమును అనుసరించినచో ఆరోగ్యమయిన, అందమయిన, శరీరము చేకూరును. మరియు చురుకుదనమును, సుఖమును చేకూర్చును.

బైల్‌బీన్సు క్రొత్త ఆరోగ్యమును బలమును చేకూర్చి లావును తగ్గించును. అందుచే మీరు యౌవనముగా నుండి, బలము గలిగి యుండవలెననిన నిద్రపోవుటకు ముందు బైల్‌బీన్సు పుచ్చుకొనుట జ్ఞాపకముంచుకొనుడు.

రోజు 1,000,000 బైల్‌బీన్సు అమ్మబడుచున్నవి. మందులవర్తకులందరుఅమ్ముదురు. ఖరీదు సీసా రు. 1/- శాంపిల్సుకు వ్రాయుడు. పోస్టేజికి అణాబిళ్లలు పంపుడు.

దాదా అండ్ కో., పి. టి. మదరాసు.

బైల్‌బీన్సు పనిచేయు విధము:-బైల్‌బీన్సు వనస్పతులచే తయారుచేయబడుటవల్ల వీటిని సుఖముగా ప్రతి రాత్రియు సేవించవచ్చును. అది శరీరత్వమును సమపరచును. రక్తమును శుద్ధిపర్చి ప్రతిదినము సుఖవిరేచనమగునట్లు చేయును. యీ విధముగా మీ ఆరోగ్యమును వృద్ధిపర్చి మిమ్ములను అందముగాను యౌవనముగాను నుంచును.

BILE BEANS

బైల్‌బీన్సు మీ ఆరోగ్యమును, అందమును వృద్ధిచేయును.

ప్రకటన

తెలుగు యింగ్లీషు చదువుకొని యుండి ఆయిలు యింజనులు గ్యాసు యింజనులు విషయమై సంపూర్ణజ్ఞానము అనుభవముకలిగి వాటిని సమర్థతతో మరమ్మతు చేసి సక్రమముగా నడుపగల డ్రైవరు కావలెను. వివరములతో మాకు వెంటనే రాయవలెను.

శ్రీ సూర్యనారాయణ
స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు,
పందలపాక, తూర్పుగోదావరిజిల్లా."

నోటీసు

పెద్దాపురం మునిసిపాలిటీ

ప్రజలందు మూలముగా తెలియజేయునదేమనగా, ది 1-10-42 నుండి 30-9-45 వరకు అనగా 3 సం॥రములవరకు పెద్దాపురం మునిసిపల్ లిమిట్సులో నున్న మాంసపు చెరువులో చేపలుపట్టి పెంచుకొని వాటిని పట్టి కొని పోవు హక్కును, ది 29-9-42 వ తేదీ మధ్యాహ్నం గం 3 లకు మునిసిపల్ ఆఫీసులో కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరుచే వేలం వేయబడునని తెలియపర్చడమైనది. పాట వివరములు మునిసిపల్ ఆఫీసులో తెలిసికొనవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, పెద్దాపురం. } జె. సాంబయ్యచౌదరి, కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు.

వేలము అమ్మకము

హెచ్. హెచ్. అబ్దుల్ అజీజ్ సాహెబ్ అండ్ కంపెనీ, యిన్‌సాల్వెన్సీ ఐ. పి. నెం. 37 ఆఫ్ 1942 మెసర్సు ముర్రే అండ్ కంపెనీ, అక్షనర్లు, మద్రాసు జార్జిటౌను, నెం. 23, గోడౌన్ స్ట్రీటువద్ద, హెచ్చుస్టాకుగుడ్డలు, వాయిల్సు, మల్లులు, టీటేల్, కోటుగుడ్డలు, హొజ్రీ గుడ్డలు, ఇనపపెట్టె, ఫర్నిచరు వగైరాలు, ది 1942 సం॥ సెప్టెంబరు 26-వ తేదీ శనివారం నాడు మొదలుకొని, ప్రతిదినము ఉదయం 11 గంటలకు బహిరంగంగా యేలం వేస్తారు.

క్యాటలాగుకు, యితర వివరాలకు, మెసర్సు ముర్రే అండ్ కో., అక్షనర్లు, 1/18, హాంబులోడ్డు, మద్రాసునకు వ్రాసుకోండి.

హెచ్చరిక

చిల్లా ఆదినారాయణ అనే నల్లగా బక్కపలచనగావుండు సుమారు 25 సం॥ రములు వయస్సుగల బ్రాహ్మణకులస్థుడు బెజవాడలో మా ఆఫీసుకు అప్పవద్దకు వస్తూవుండి దొంగతనముగా కొన్ని లెటరుపేపర్లు, కవర్లు, రసీదులు, బుక్కులు వగైరా సంగ్రహించి మాతో వ్యాపారము సంబంధము వుండువారికిద్దకు వెళ్లి వారితో తాను మా తరపు గుమాస్తానని, లేనిపోని మోసపు మాటలు చెప్పి డబ్బు వసూలుచేయుచున్నట్లుగా తెలియుచున్నది. ఇందుకు నిదర్శనముగా ది 12-9-42 తేదీన చీరాలకాపురస్థుడు దుగ్గినేని కొండయ్యగారిపేర నేను వ్రాసి నట్లుగా ఒకపోస్టర్డు వుత్తరం నెం 16892 రుగా పృష్ఠించి పదరు కొండయ్యగారు గ్రామములో లేనిసమయము చూచి వారితమ్ముడి పోషగించి రు 100 లు తీసుకున్నట్లు తెలియవచ్చినది. ఇందునుగురించి నేను తగు చర్య తీసుకొనవలసియున్నాను. గాన ప్రజలు యిట్టి మోసములకు లోనుకాకుండుటకై యింగుమూలముగా హెచ్చరించుచున్నాను.

పచ్చవ పాపయ్య,
సున్నం, బొగ్గు వ్యాపారం, బెజవాడ.

ఉచితము

మాసిపోనటువంటి మా అమెరికన్ న్యూగోల్డు, దానితో చేయబడిన ఆభరణముల ఏజన్సీకి నేడే వ్రాసుకొని సెలకు రూ 125/- లను సంపాదించుకొనండు. అది గీటురాతిపై సరకపు బంగారమువలె గీటుపడును. అసలు బంగారముతో కలియును. అతిసూక్ష్మబుద్ధిగల నగలవర్తకులుగూడ అసలు బంగారమునకు దీనికి భేదములను కనిపెట్టజాలరు. రెండు జతల చెవిపోగులు, రెండు జతల గాజులు, రెండు క్రొత్తమోస్తరు ఉంగరములు, 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, శాంపిలుగా పంపబడును. క్యాటలాగు, ఏజన్సీపరతులు ఉచితము. J (2-103)

THE NEW GOLD SUPPLY CO.
Halka No, 47, (A. Pt, M.) Lahore.

మాలసుగంధితైలము

సవాయేహుసు, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు, మొ॥ వాటిని ఖండించును. 20 తుం॥ డబ్బి 1/4 వి. పి. 0-7-0 పి. శ. ఎ. అండ్ కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా. No. 5.

గంటలపంచాంగం

చిత్రభానునం॥ భాద్రపద బ॥ ప్రథమ 1942 సం॥ సెప్టెంబరు 25 శుక్రవారం

సూ॥ కృ ప్రసా 6-40 కు భా ప 11-59 వర్జ్యం రా 12-13 మొ 1-51 కు.

బ॥ ద్వితీయ సెప్టెంబరు 26 శనివారం

సూ॥ కృ సా 6-32 కు ప 12-23 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ సెప్టెంబరు 24 తేది గురువారము

కార్యవర్గాధికారములు

రాజప్రతినిధి కార్యవర్గమునందత్యధికసంఖ్యాకులు భారతీయులను విషయమును, బ్రిటిషు నాయకులు, భారతదేశము నేడించుమించు స్వపరిపాలనాధికారమును అనుభవించుచున్నదని, ప్రపంచమునకు ప్రదర్శించుటకుపయోగించుచున్నారు. చర్చిలు ప్రధానియు, సర్ స్టాఫర్డు క్రిప్సుగారును గూడ తమ ప్రసంగములం దీవిషయము నకే ప్రాధాన్యత నొసగుచుండిరి. భారతప్రభుత్వ కార్యవర్గసభ్యులలో నొకరగు సర్ ఫిరోజ్ ఖాన్ నూన్‌గారు గూడ, ఇటీవల అలీగఢ్ విశ్వవిద్యాలయమునందు పన్యసించుచు, ఆంగ్లదేశమున సార్వభౌమునివలె, ఈ దేశమున రాజప్రతినిధి గూడ కార్యవర్గసభ్యుల సలహాల ప్రకారమే పరిపాలించుచుండె ననియు, తనకు తెలిసినంత వరకు, రాజప్రతినిధి యెప్పుడును కార్యవర్గపు సలహాలకు విరుద్ధముగ వ్యవహరించి యుండలేదనియు ప్రకటించెను. అట్టి సందర్భమున కాంగ్రెసు నాయకులు రాజప్రతినిధి కుండి, కార్యవర్గపు సలహాల మన్నించెద నని ప్రత్యేక మగు వాగ్దానమును గోరియుండుట అవివేకమని నిరసించుటకు గూడ అతడు వెనుదీయలేదు.

కాని, సర్ మహమ్మద్ ఉస్మాన్ గారు ప్రభుత్వముతరఫున స్టేటు కౌన్సిలునందు ఒసగిన సమాధానములు బ్రిటిషునాయకులును, నూన్ గారును గావించిన వర్ణన లన్నియు ఎంత నిరాధారములైనవో దెలుపుచున్నవి. కేంద్రమున జాతీయ ప్రభుత్వమును నెలకొల్పుటకు రాయబారముల సాగించువిషయమై ప్రభుత్వము వారాలోచించుచున్నారాయని నప్రూగారు ప్రశ్నింపగా అది ముఖ్యముగ గవర్నరు-జనరలు సకును బ్రిటిషుప్రభుత్వమునకును సంబంధించినదిగాని, భారతప్రభుత్వమునకు సంబంధించిన విషయము గాదని ఉస్మాన్‌గారు తెలియజేసిరి. దీనినిబట్టి రాజ్యాంగసమస్యకు సంబంధించిన విషయములయందు, రాజప్రతినిధి కార్యవర్గమునకెట్టి యధికారమును లేదనియు, ఆవిషయములయందు గవర్నరు- జనరలు సాగించుచుండు విధానమును మార్చుటకు సలహాయొసగుటకుగూడ ప్రభుత్వము నందలి భారతీయ కార్యవర్గసభ్యుల కెట్టి అనకాశములేదనియు వేరుగ జెప్పనక్కరలేదు. కుంజ్రూగారి ప్రశ్నకు ఉస్మాన్‌గారు జవాబొసగుచు రాజ్యాంగ విషయములలో గవర్నరు జనరలు, కార్యవర్గపు సలహాను కోరినయెడల మాత్రమే, వారు సలహాయొసగగలరని వెల్లడించెను. కార్యవర్గసభ్యులలో నెవరైన తమంత దాముగ నీ విషయములను, కార్యవర్గసమావేశమున చర్చకు దీసుకొని రావచ్చునా యని స్పష్టముగ ప్రశ్నింపబడినపుడు గూడ, అతడదే సమాధానమొసగెను. దీనినిబట్టి, కార్యవర్గ సభ్యులకు నిబంధనలప్రకార మట్టి అధికారము లేదని స్పష్టపడుచున్నది. గవర్నరు - జనరలు ప్రతి విషయమును కార్యవర్గసమావేశమునందు చర్చకు దేవలెనను నియమము లేదు. కార్యవర్గముతో చర్చించుట కతని కిష్టములేనిచో, గవర్నరుజనరలు తనంతట తానే చర్యదీసుకొనవచ్చును. ఒకవేళ కార్యవర్గమును సంప్రదించినను వారిసలహాల నంగీకరింపనలెననునియమము లేదు. ఈ విషయమును గుర్తించుచో ప్రస్తుతరాజకీయ సమస్యల సందర్భమున భారతప్రభుత్వ కార్యవర్గ సభ్యులనిస్సహాయస్థితిని, తెలియుటకష్టముగాదు. కార్యవర్గపు సలహాలను మన్నించెదనని రాజప్రతినిధినుండి హామీని కోరకుండ కాంగ్రెసువారు కార్యవర్గమున చేరినను, ఇటులనే యుండెడిది. ఆత్మగౌరవము గలవారెవరును, అట్టిస్థితికి అంగీకరింపజాలరు. కాంగ్రెసు నాయకులు, ముందుగ నట్టి హామీని కోరుట, అవివేకము గాదనుట కింతకంటె బలమగు నిదర్శన మనవసరము.

స్టేటు కౌన్సిలులో, రామశరణు దాసుగారు నుడివినటుల—"భారత ప్రభుత్వకార్యవర్గమున 11 మంది భారతీయులు గలరనువిషయము, ఈ దేశమునందలి నిజమగు వ్యవహార పరిస్థితులను ప్రపంచమునుండి మరుగుపరచుట కుపయోగింపబడుచుండుట" శోచనీయము. ఈ కార్యవర్గసభ్యులకు బ్రిటిషు ప్రభుత్వము నిర్ణయించు విధానములను తాబేదారులవలె నమలు జరుపుట కంటె ఎక్కువ అధికారము లేదు. ఇట్టి సందర్భములలో భారతీయసభ్యులు, తమ హక్కులను చెలువబెట్టుకొనుటకు పోరాడకుండ, తమపేరిట నిట్టి ప్రచారము సాగుచుండ చూచుచు నూరకొనుట వలన, తమకే గాక, భారతజాతి కంతకును గూడ తీరని అపచార మొనర్చినవారగుచున్నారు.

భారత ప్రజలఅవిశ్వాసం తొలగింపవలెను

ఇండియ ప్రభుత్వానికి న్యూయార్కు టైమ్సు హితవు

న్యూయార్కు, సెప్టెంబరు 23:— న్యూయార్కు టైమ్సు పత్రికలో ప్రధాన వ్యాసములో నేడు కలలాగ వ్రాయబడెను.

"ఇండియా సమస్యను పరిష్కరించుటకు మళ్లీ ప్రయత్నములు జరుగవలెను". యుద్ధము మునిగిన తరువాత యిండియాలో బ్రిటిషువారికి స్నేహితుడు వక్కడు కూడా వుండడని యిండియాలో ప్రజలందరున్ను యేకాగ్రీవంగా చెబుతున్నారు" అని యిండియాలో మా ప్రధాన విలేఖరిగా వున్న హెర్బర్ట్ మాథ్యూసుగారు పంపిన తంతివార్త నేడు మా కార్యాలయమునకు చేరింది. భారతీయుల అభిప్రాయం యీ విధముగా వున్నమాట నిజమే అయినయెడల యిండియాదేశ రక్షణ విషయములో శ్రేష్ఠమైన పద్ధతి అవలంబించబడుతూ వున్నదని యెవరన్ను నమ్మజాలరు. గాంధిగారిని కాంగ్రెసు నాయకులను అరెస్టు చేయడము అవసరమే ఇండియా దొరతనమువారికి మరి వకదారి లేనేలేదు, అని మేముకూడా అంగీకరిస్తాము. కాని యిండియా దొరతనము వారిబాధ్యత యింతటితో తీరదు. ఇండియాలోని ప్రజలలో అవిశ్వాసమును తొలగించుటకు తగినరీతిని బ్రిటను యిండియాదేశమునకు సమాధానము కూర్చుటకు బ్రిటను యిండియా దొరతనమువారు శక్తివంచన లేకుండా ప్రయత్నించవలెను. వివేకముగల రాజనీతిజ్ఞుల కిది ముఖ్యకర్తవ్యము.

క్రమముగా రష్యయనులదే పైచేయి యగుచున్నది

స్టాలిన్‌గ్రాడు ఉత్తరభాగంలో ఆశాజనకమగు పరిస్థితి

క్రొత్తరష్యనుసేనలరాక

మాస్కో, సెప్టెంబరు 23:—

"స్టాలిన్‌గ్రాడునగర ఉత్తరభాగమున రష్యనులు పోయిన స్థలములను క్రమముగా రాబట్టుకొనుచున్నారు. ఈ నగరదక్షిణభాగమున యుద్ధము తీవ్రతర మైనది." అని రాయిటరు ప్రత్యేకవిలేఖరివృత్తాంతములో కలదు.

స్టాలిన్‌గ్రాడు రంగం

మాస్కో, సెప్టెంబరు 23:— రాయిటరు ప్రత్యేకవిఖరి యింకను ఇట్లు వ్రాసెను:—

"నగరములో మమ టాంకులు సేనలు పురోగమనము సాగించు మార్గమును నిరాటంకముగా నొనరించుటకై ఆ మార్గముపైన జర్మను వైమానికులు బీభత్సముగా బాంబుల వర్షము కురిపించుచున్నారు. అందువల్ల వారనుకొనిన ఫలితము మాత్రమేకాక అనుకొనని ఫలితముకూడ కలుగుచున్నది.

బాంబులవల్ల కూలు కట్టడములక్రింద పడి రష్యనులే కాక నగరములోనున్న జర్మను సైనికులుకూడ మరణించుచున్నారు.

విమానదాడులవల్ల నగరము రూపులేకుండ చేయు యత్నం

జర్మను విమానదాడుల ఫలితమును దృశ్యములనుగన్నింపనలవి కాదు. ఆ సుప్రసిద్ధ పాఠశాలలు మేడల వరుసలు నేలమట్టమయ్యెను. బాంబులు గుమ్మరించి నిర్ధూమధామ మొనరించి, ఇచ్చట నగరముండెనను గుర్తు తెలియకుండ జేయుటకు శత్రువు సంకల్పించెను.

మూలఇళ్లలో పోరాటము

వీధులలో మూలలమన్న ఇండ్లు ప్రాముఖ్యము ఎక్కువ. ఈ ఇళ్ళను ఆక్రమించినచో, మిగత ఇళ్ళను సులభముగా వశపరచుకొనవచ్చును. కనుక ఈ ఇళ్ళకొరకుఘోరమగు యుద్ధములు జరుగుచున్నవి.

ప్రతి రాతియిల్లు ఫిరంగులతోను మరఫిరంగులతోను ఒక చిన్నకోటవలె నున్నది.

జర్మనుల వశమైన కొన్ని గృహములను రష్యనులు తిరిగి వశపరచుకొనగలిగిరి.

క్రొత్త రష్యను సేనలు

క్రొత్త రష్యనుసేనలు వాల్గానదిని తూర్పునుండి దాటినగరము చేరుకొనెను."

రష్యను ప్రకటన

రష్యను ప్రకటనకూడ క్రొత్తసేనల రాకను తెలుపుచున్నది. ప్రకటనలో యింకను ఇట్లు కలదు:—

"ఇంతవరకు ప్రపంచచరిత్రలో యెన్నడును ఇటువంటి భీషణమగు యుద్ధము జరిగియుండలేదు. రాత్రియంతయు బాంబుల ఫిరంగిగుండ్ల ప్రేలుడు కొంతులు కన్నులు మిరుమిట్లు కొలుపుచుండగా నిద్రమేల్కొను రష్యను సేనలు తెల్లవారగానే మరల అదే దురవస్థకు లోనగుచున్నవి.

ఒకచోట మాత్రము జర్మనులు కొన్ని వీధులను పట్టుకొనగలిగిరికాని ఇంకొకచోట, అసంఖ్యాకమగు శత్రుదాడులు విశేషఫలము లేకయే మరలింపబడెను. 600 మంది జర్మనులు హతులైరి. ఒకచోట నెయ్యిమంది జర్మనులు మరణించిరి. నగర ఉత్తరభాగమున కనబడిన మూడురోజులలో కనబడేసిన శత్రుసైనికులు రెండువేలకు తక్కువ యుండరు. ఉభయపక్షముల టాంకులు చాలాసార్లు తీవ్రముగా తలపడెను. జర్మనులు నెట్టుకొనుచు రష్యనులు కొంత ముందుకుపోగలిగినను, ఒక పెద్దరోడును పట్టుకొనిరి."

నగరమునకు వెలుపల రష్యను విజయము

నగర ఉత్తరభాగమునకు వెలుపల రష్యనులు నాకాదళ సైనికులు, 5 మైళ్ల ప్రదేశమును ఆక్రమించియున్న జర్మను రుమేనియనుసేనలను భేదించి వాటిని చెల్లాచెదరుగావించిరి. మూడుమైళ్ల దూరము పరుగెత్తువరకు జర్మనులు వెనుకకు తిరిగిచూడలేదు. రష్యనులకు ఇది గొప్పవిజయమని చెప్పవచ్చును. ఒక ముఖ్యమైన కొండ వారికి స్వాధీనమయ్యెను."

జర్మను ప్రకటన

బర్లిను, సెప్టెంబరు 23:— స్టాలిన్‌గ్రాడు నగరములో యుద్ధతీవ్రత ఏమాత్రమును తగ్గలేదని జర్మను ప్రకటనలో కలదు.

కాకసస రంగం

మాస్కో, సెప్టెంబరు 23:— కాకససు తూర్పుభాగములో మజ్దాక్ ప్రదేశములో పెరెకోపదవి దక్షిణ తీరమున టాంకుదళములను పురోగమనార్థము జర్మనులు పంపిరి. కాని అవి చేతకాక వెనుకకు తిరిగివచ్చెను. కొంతసేపు జరిగిన యుద్ధములో 200 మంది జర్మనుసైనికులు మృతి పొందిరి.

కాకససు పడమటిభాగమున నవరాసిస్కుకు దక్షిణమున పర్వత ప్రాంతములో జర్మనులు జట్లు జట్లుగా దాడిసలిపిరి. కాని ఒక్కమాటైనను వారిమనోరథ మీడేరలేదు చివరకు ఒక కనుమమార్గమునుండి వారు తరిమివేయబడిరి. ఇచ్చట కొన్నిచోట్లు రష్యనుల వశమయ్యెను. సముద్రమువైపు నుండి వచ్చిన కొలది రష్యనుసేన ఇచ్చటి రుమేనియనుసేనలో ప్రవేశించి వీర విహార మొనరించెను. చాలామందిని తెగటార్చెను.

ఇతర రంగములు

మాస్కో, సెప్టెంబరు 23:— మాస్కోరంగంలో రెజెవుదగ్గర జర్మను తిరుగుబాటులు భీషణముగా నున్నవి. కొన్ని గ్రామములు మాటిమాటికి చేతులు మారుచున్నవి. కాని మొత్తంమీద శత్రువును రష్యనులు అదుపులో నుంచుచున్నారని చెప్పవచ్చును. శత్రు పురోగమన యత్నములు భగ్నమై తిరోగమనముక్రింద మారెను.

వరోనెజురంగంలో శత్రుసైనికాధికారులనేసలు మరణించుటవల్ల వారిస్థానములను యిప్పుడు తక్కువ తరగతివారగు నాకమిషన్డు అధికారులు భర్తీజేసి పరిపాలించుచున్నారు.

లెనిన్‌గ్రాడు రంగంలో శత్రురక్షణలను భేదించి చాలా లోపలకుపోయిన రష్యను సేన ఒక ముఖ్యమగు గ్రామముకొరకు పోరు ప్రారంభించెను.

కడలిలో పోలీసుకాల్పులు

ఒకరుచనిపోయిరి, యిద్దరకు గాయములు

సంఘటన వివరములు

మద్రాసు, సెప్టెంబరు 24:— తిరునల్వేలిజిల్లా కడలి గ్రామములో 22 వ తేదీన పోలీసులు తుపాకులను గాల్చిన వివరము లిచ్చుడు దెలిసినట్లు నేడు ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

ఆ గ్రామంలో ఒకడు ప్రాణానికి ఆస్తికి నష్టం కలుగకేయాలని ప్రోద్బలిస్తున్నాడని తెలిసి పోలీసువారు సాయంత్రం 6 గంటల కాలమునకు వెళ్లి అతనిని అరెస్టుచేయబోగా, అతడు యెదురుతిరిగి పోలీసులపైకత్తి విసరెను. గ్రామస్థులందరిని పోగుచేసి పైబడవలెననికోరెను. అప్పుడు నంపు ఒకటి చేరి పోలీసులపైకాల్లు విసిరెను. అయిదుగురు పోలీసువారికి గాయములు తగిలెను. పోలీసువారు మూడుబారులు కాల్చిరి. ఒకరు చనిపోయిరి. మరియొకరికి గాయములు తగిలెను. మరొకరికి కొద్దిగా గాయములు తగిలెను.

90 మంది అరెస్టు

మదురాదు పోలీసువారు మరల ఆగ్రామమునకు పోయి 90 మందిని దొమ్మిసేరముక్రింద అరెస్టుచేసిరి.

ఆడ్వైజరుల మార్పు

మదరాసు, సెప్టెంబరు 24:— టి. ఆర్టిసుగారు, మదరాసు గవర్నరు అడ్వైజరు పదవినుండి 6 వారాలు సెలవుపొంద బడిరి.

అడ్వైజరు ఎస్. వి. రామమూర్తిగారు విద్య ఆరోగ్యశాఖ, న్యాయ, దేవదాయ ఎక్సైజు శాఖలు, కమర్షియల్, టాక్సులు నిర్వహింపరు.

భారత ప్రభుత్వ వైఖరి

స్టేట్‌కౌన్సిలులో విమర్శలు

ప్రస్తుత దుస్థితి తొలగింపవలెనను సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:— ప్రస్తుత స్థితిగతుల విషయమై నిన్న స్టేట్‌కౌన్సిలులో సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారు ప్రారంభించిన చర్చ నేడుగూడ జరిగెను.

శ్రీ నారాయణ మెహతాగారు

నేటిచర్చ ప్రారంభించుచు శ్రీ నారాయణ మెహతాగారిట్లు చెప్పిరి:—

గత యుద్ధకాలమునుండియు భారతదేశములో ప్రబలిన వాంఛల నరికట్టుట వల్ల ప్రస్తుతస్థితి యేర్పడినది. భారతదేశమునకు స్వాతంత్ర్యమిత్తుమని వాగ్దానము చేసినగాని యిప్పుడు భారతీయులు సంతృప్తిపడరు. బ్రిటెను తన వాగ్దానములను నెల్లింపవలెనని భారతీయులు కోరుచుండిరి. కాని బ్రిటెను భారతీయుల్లో తగాదాలుపెట్టుచు స్వపరిపాలనము వీలుకాదని ప్రభుత్వమునకు చాటబ్రయత్నించుచున్నది.

సర్ కె. ఆర్. మెనన్‌గారు

ప్రస్తుత కాంగ్రెస్ ఉద్యమమును సర్ మెనన్‌గారు ఖండించి, ప్రభుత్వచర్యలను సమర్థించినందుకు భారత కార్యనిర్వాహక సభ్యుల నభినందించెను. ఉదారమైన క్రిప్సు సూచనలను రాజకీయపార్టీలు నిరాకరించుట శోచనీయమని చెప్పి, ప్రస్తుత స్థితిగతులను చక్కబరుచు బాధ్యత భారతీయులదని మెనన్‌గారు చెప్పిరి. యుద్ధములో విజయముస్థిరకలుగుట కంటెను తోడ్పడవలెనని ఆయన కోరెను.

రాయ్‌బహదూర్ రామశరణదాసుగారు

భారతప్రభుత్వమువారి టీవల ప్రచారములోనికిదిగిరి. కాంగ్రెసు ఉద్యమమునకు బలమేమియు నుండదని ఊహించి వారు "అంతయు కాంగ్రెసుగానున్నది" అని చెప్పదొడంగిరి. అకస్మాత్తుగా ప్రభుత్వమువారు రమప్రచారపద్ధతిని మార్చి దేశములో గొప్పతిరుగుబాటు జరుగుచున్నదనియు, మిలిటరీ, పోలీసులు లేనిది అది అణగిపోయి యుండెదిగాదనియు చెప్పిరి. యుద్ధసమయములో కాంగ్రెసు నాయకులను జైలులో నుంచు ఉద్దేశ్యముతో వారి ప్రచారము చేయుచున్నారని నా అనుమానము. డిఫెన్సు ఆఫ్ ఇండియా ఆక్టును దురుపయోగ పరుచుచున్నారు. కార్యనిర్వాహక వర్గములో 11 మంది భారతీయులున్నారని చెప్పి వారు ప్రపంచమును మోసపుచ్చుచున్నారు. భారత స్వాతంత్ర్య సాధనకై భారత కార్యనిర్వాహక సభ్యులు బాగుగా తోడ్పడెదరని కోరుచున్నాను. ప్రభుత్వమువారు తమ ప్రచారము మాని నిజస్థితిగతులు నెదుర్కొనవలెను అని రాయ్ బహదూర్ రామశరణదాసుగారు చెప్పిరి.

ఆర్. కె. హాడోగారు

బిరోపీయుల ప్రతినిధి హాడోగారిట్లు చెప్పిరి:—

కాంగ్రెస్ ప్రస్తుతము పడిపోయినను మరల లేచి వర్తకుల తోడ్పాటుతో అల్లరి చేయగలుగును. మేము ఇండియానుండి వెళ్లిపోదలపమని స్పష్టముగా తెలిసికొనవలెను. ఇచ్చటనేయుండి దేశాభివృద్ధికి యిదివరకు మాదిరిగా తోడ్పడుచుండెదము. యుద్ధము జరుగుచుండగా ప్రభుత్వమును మార్చవీలు లేదు. ప్రజాభిప్రాయము ప్రకటించు ఒక గొప్ప పార్టీ శత్రువును ప్రతిఘటించుపనిలో యితరులతో చేరనప్పుడును, యితర పెద్ద పార్టీలుమారముగా తొలగియున్నప్పుడును నిజమైన జాతీయ ప్రభుత్వమే ఏర్పరుచుట వీలుకాదు. ప్రస్తుత సహాయమున అందరు తమ విభేదములు మరచి జయము కలుగుటకు తోడ్పడవలెను.

మహమ్మద్ ఉస్మానుగారి సూచన

ప్రస్తుత స్థితిగతులను చక్కజేయుటకు భారత కార్యనిర్వాహక సభ్యులు ప్రణాళిక తయారుచేయవలసినది. కాని వారట్లు చేయలేదు. ప్రస్తుత పద్ధతి ఫలప్రదమైనదా కాదా యనువిషయము జపాను దండెత్తినప్పుడు తెలియును. బ్రిటిషువారిపై జనసామాన్యములో ద్వేషభావము కలదు. ప్రస్తుత ఉద్యమము ఈ ద్వేషమును వృద్ధిచేసెను. కాంగ్రెస్‌వారు రక్షచేసిరి. అల్లరులను ఖండింపవలెను. సహాయము చేయగోరుచున్న వారిసహాయం పొందుకొనవలెను. భారత శాసనసభ్యుల నొకదానిని ప్రభుత్వమువారు సమావేశపరిచి, ప్రస్తుత ప్రతిబంధనము తొలగించుటకు ఒకప్రణాళిక తయారుచేయింపవలెను. ఈప్రణాళికను రాజప్రతినిధికి పంపవలెను అని మహమ్మద్ ఉస్మాన్‌గారు చెప్పిరి.

సర్దారు బహదూర్ శోభాసింగు

ప్రస్తుత బిలుమస్థితిలో సిక్కులుచేసిన ప్రశంసనీయమగు సేవను శోభాసింగుగారు సభకు జ్ఞాపకముచేసిరి. సైన్యమునకు సిక్కులు చేయుచున్న సహాయమును ఆయన తెలిపెను. సిక్కులు దేశైక్యమును కోరుచున్నారనియు మహమ్మదీయులు హెచ్చుగానున్న రాష్ట్రములలో మహమ్మదీయులకు స్వయం నిర్ణయాధికార మొసంగునచో, మహమ్మదీయేతరులకుగూడ స్వయం నిర్ణయాధికార ముండవలెనని ఆయన చెప్పెను.

ప్రస్తుతస్థితికి ప్రభుత్వమువారే కారకులు. కాంగ్రెసువారిని సంతృప్తి పరుపవలెనని ప్రభుత్వంవారు ప్రయత్నించుచుండిరి. కాని ప్రభుత్వమువారు రాయబారములు చేసినప్పుడెల్ల కాంగ్రెసు కొమ్మెక్కి కూర్చును చుండెను. తోడ్పడ సిద్ధముగానున్న లీగుతో కాంగ్రెసువారు రాయబారములు జరుపరైరి. అధికారములో లీగును చేరినపాలా సంగి, పాకిస్థాను విషయమై యిప్పుడే నిర్ణయము చేయకుండా నుండుటో లీగువారు తోడ్పడెదరు. ఈ మరతులపై ప్రభుత్వమువారు లీగు తోడ్పాడు పొందగలరు అని ముస్లిమ్‌లీగుప్రతినిధి పాచ్‌పా గారు చెప్పిరి.

కోర్టుధిక్కారణనేరం

ఇండియను ఎక్స్‌ప్రెస్ సంపాదకునకు శిక్ష

మదరాసు, సెప్టెంబరు 24:— ఇండియను ఎక్స్‌ప్రెసు పత్రిక సంపాదకులు ప్రచురణకర్తలను రామనాథగోయింకాగారు కోర్టును ధిక్కరించి అవమానించిరని తేబడిన కేసులో ప్రధాన న్యాయమూర్తియు, న్యా॥ లక్ష్మణరావు, న్యా॥ కృష్ణస్వామయ్యంగార్లు నిన్నను తీర్పునిచ్చి రూ. 250 జరిమానా యివ్వనిచో 2 నెలలు శిక్ష, విధించిరి. ఖర్చులక్రింద రూ. 150 యివ్వాలనిరి.

ప్రతివాది తనపత్రికలో అసభ్యపు ప్రకటన వేసినందుకు 3 వ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుచే రూ 100 జరిమానా శిక్ష ఆగస్టు 14 వ తేదీన విధించబడెను. ఆగస్టు 16 న ఆతను తన పత్రికలో యీ శిక్షనుగూర్చి విమర్శిస్తూ "ప్రభుత్వమువారితో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరముల ఫలితంగా యీ కేసు దాఖలు చేయబడిందని ప్రాసిక్యూషనువారు స్పష్టంగా తెలిపి, మేజస్ట్రీటు అంగీకారంపై అందుకు సంబంధించిన పార్శ్వం బయల్పెట్టలేదు. ప్రభుత్వంవారు నెనుకదన్నుగ నున్నారని తెలిసినపుడు దినవ ఉద్యోగియను మేజస్ట్రీటు యెవ్వడుకూడ యింకోలాగ తీర్పునిచ్చ నను కోడానికి వీలులేదని, సంపాదకీయ వ్యాసం వ్రాసెను.

కోర్టు ధిక్కారము యింతకన్న ఎక్కువ ఘోరముగ నుండదు. దినపత్రికోర్టులపై యిటువంటినిందలు మోపుటను హైకోర్టువారు సహింపరు. ప్రతివాది క్షమాపణకోరినందున ఖైదుశిక్ష లేకుండా జరిమానా విధించితిమని ప్రధానన్యాయమూర్తి అనెను.

అడ్వకేటు-జనరలు ప్రభుత్వం తరఫునను వి. సీతారామరావు, వి. సి. గోపాలరత్నం గార్లు ప్రతివాదితరఫునను హాజరైరి.

పాంటంగులో జపానీయుల క్రొత్తదాడి

చైనానేనల తీవ్రనిరోధం

చుంకింగ్, సెప్టెంబరు 23:— చైనా ఈశాన్యదిశయందున్న మార్షల్ చాంగ్‌కైషేకుగారి సైన్యం పాంటంగ్‌లో క్రొత్తగా ప్రారంభమైన జపానుదాడిని తీవ్రంగా నిరోధిస్తున్నట్టు బుధవారంరాత్రి ఇక్కడ అధికారికత్వా తెలియవచ్చింది.

చైనానేనలు చెకియాంగ్ రాష్ట్ర ముఖ్యపట్టణమైన కిన్వాను అధిగమించి ఈశాన్యదిక్కున 32 మైళ్లలోవున్న టుంగ్ యాంగ్ ముఖద్వారాన్ని చేరుకున్నవి. లాంచీ రంగంలో చేనానేనలు లాన్ నదివరకుముందుకు పాకినవి. చెకియాంగ్ - కియాంగ్సిరైల్వేకు టుంగ్ యాంగ్ కూ పదిమైళ్లుమాత్రమే వుంది.

మదరాసుపోలీసుచట్టసవరణ

మద్రాసు, సెప్టెంబరు 24:— మదరాసు నగరంలో డిప్యూటీ పోలీసు కమిషనరులు నేరస్తులను క్రి. ప్రా. కోడు 167 ప్రకారం మేజస్ట్రీటుల ఉత్తరువు లేకుండ రిమాండులో నుంచుటకు అధికారమిచ్చుచు నగరపోలీసు చట్టము సవరించుచు, చిన్నచట్టమును యీవారం గజెటులో ప్రభుత్వంవారు ప్రకటించిరి. ఈ చట్టానికి ఆ తేదీనున్నచో అక్టోబరు 23 తేదీలోగా తెలుపుకోవలెను.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 24:—		12-30 నం.
పవరను 1-కి	(టోకుధర)	48-6-0
పవరను 1-కి	(చిల్లరధర)	48-8-0
పెట్లా బంగారు	(తులం)	57-8-0
గోల్డుమాసా తులము 1-కి		57-0-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	94-8-0
బారు వెండి ,,	(వాయి)	
వెండి తులం	1-కి	0-15-6

ఆంధ్రదేశ పరిస్థితి

—(౫)—

శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రి అరెస్టు

కోవూరు, రేపల్లెలలో స్త్రీలకుశిక్షలు

(మా విలేఖరుల వద్దనుండి)

మదరాసు, సెప్టెంబరు 24:— శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు, వినయాశ్రమం స్థాపకులు) జార్జిటవునులో నుండగ నిన్నరాత్రి అరెస్టుచేయబడిరి.

రేపల్లె

రేపల్లె, సెప్టెంబరు 23: — ఇండియా డిఫెన్స్ ఆర్డినెన్సు క్రింద డెప్టీకలెక్టరుగారు నేడు అరెస్టు చేయబడిన సిద్ధాబత్తుల లక్ష్మీకాంతమ్మ శ్రీ పండితారాధ్యుల సత్యవతిగార్లకు ఆరునెలలు కఠిన శిక్షయు, పువ్వాడ నాంచారయ్య హామెర్ల మస్తాన్ గార్లకు 9 నెలలు కఠినశిక్షయు, 100 రూపాయలు జరిమానాయు, వెల్లించని యెడల రెండునెలలు శిక్షయు విధించిరి. ముప్టి సత్యనారాయణగారికి 9 నెలలు కఠిన శిక్ష మరి 100 రూపాయలు జరిమానా వెల్లించనియెడల 2 నెలలు శిక్ష. మరొక వెన్నపూసక్రింద వీరికి 6 నెలలు శిక్షలు విధించినారు. అందరకు సి. క్లాసుఇచ్చినారు. శ్రీమతి పత్తిపాటి సీతమ్మ నాదెళ్ల రంగమ్మ గడ్డిపాటి రాఘవమ్మగార్లకు 6 నెలలు కఠిన శిక్షలు విధించిరి. పత్తిపాటి సీతమ్మగారికి గోదుమఅన్నం పెట్టుటకు అంగీకరించిరి.

శ్రీ. నాగళ్ల రామకోటయ్య, తుమ్మల రమణయ్య, తుమ్మల వెంకట కృష్ణయ్య, కావూరు రత్తయ్యగార్లకు 9 నెలలు కఠిన శిక్షలు రు 200-0-0 లు జరిమానాయు విధించిరి. కావూరు రత్తయ్యగారికి ఇంకొక 6 నెలల శిక్ష కూడా వేసిరి. అందరకు సి. క్లాసు ఇవ్వబడెను. నాగళ్ల రామకోటయ్యగారికి గోదుమఅన్నం పెట్టుటకు అంగీకరించిరి.

నరసారావుపేట

సెప్టెంబరు 22:—సుమారు పది దినముల క్రితము శ్రీ మేళ్ల చెర్వు ఆంజనేయులు అనుయువకుడు యిచ్చటనుండి బెజవాడకు పోవుచున్న రైలులోని అలారము గొలుసు లాగినందుకు పోలీసువారు అరెస్టుచేసి స్థానిక సబ్ జెయిలునం దుంచిరి. రెండు దినముల క్రింద నేరమును విచారించి ఆరుమాసములు కఠినశిక్ష విధించిరి. వానిని నిన్న బల్లారి సెంట్రలు జెయిలుకు పంపిరి.

కమ్యూనిస్టుపార్టీకి చెందినట్టియు, మాపట్టణ కాపరస్తుడైనట్టియు శ్రీ పులుపుల శివయ్యగారు కొన్ని మాసముల క్రితము బల్లారి జెయిలులోనుండి తప్పించుకొని పోయిరను నేరమునకు పోలీసువారు వారిని అరెస్టుజేసి జెయిలులో నుంచిరి. వారినేరమును విచారణజేయు నిమిత్తము వారు నిన్న బల్లారికి పంపబడిరి.

శ్రీ॥ శ్రీ॥ అంగర వెంకటసుబ్బారావుగారు

నరసారావుపేట, సెప్టెంబరు 23:— స్థానిక జిల్లా మునసబుకోర్టులో డిప్యూటీనాజరు జేసి పుష్కరవేతనమును పుచ్చుకొనుచున్న శ్రీ అంగర వెంకటసుబ్బారావుగారు తమ 77 యేట గడచిన ఆదివార మురాత్రి వృద్ధాప్యమువలన మృతి నొందిరని తెలుపుటకు చింతిల్లుచున్నాను. వీరికి 3 కొమారులును, 1 కొమార్తెయు, భార్యయు గలరు.

ఆదవాని

సెప్టెంబరు 23:—ఈనెల 19 వ తేదీన 5 మందిని 21 వ తేదీన యం. లాంగ్లే భీమసేనరావు గారిని ఒకరిని, ఇండియా సంరక్షణ చట్టముక్రింద అరెస్టుచేసిరి. కొందానిబల్లా 3 జైలులోను, మరికొందరిని నెల్లూరుజైలులోను ఉంచుటకు తీసికొనివెళ్లిరి. మిత్తిత్తమున ఈ గ్రామమునందు ఇప్పటికి 17 మంది అరెస్టు గావింపబడిరి.

అనంతపురం

సెప్టెంబరు 21:—అనంతపురం తాలూకా పూలికుంట గ్రామములో ఆక్షేపణీయమగు ఉపన్యాసం చేసెరను నేరమునకు యాకారాజశేఖరరెడ్డిగారికి ౭౫ సంవత్సరము కఠిన శిక్షయును, ఐ. సదాశివరావుగారికి ఆరునెలల కఠినశిక్షయును డిఫెన్సు చట్టం క్రింద సబ్ డివిజనల్ మేజస్ట్రేటు జనాబ్ సయ్యద్ అహమ్మద్ గారు మొన్నటిదినం విచారణ జరిపి విధించిరి. అదేగ్రామవాసులు 5 గురు యుద్ధవ్యతిరేక ప్రవర్తనకు చార్జిచేయబడి యుండి తమప్రవర్తనకు విచారము తెలుపుకొనిరి.

24-8-42 తేదీన బండమీదపల్లి గ్రామములో యుద్ధవ్యతిరేకోపన్యాసము చేసినాడను నేరముపై కింగమలబోయ వెంకటప్పకు సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారు ఆరునెలలు కఠినశిక్ష విధించిరి.

గడచిన సోమవారము అరెస్టుచేయబడి సబ్జైలులో నుంచబడియుండిన శ్రీ. కె. యస్. రాఘవాచార్యులు బి. ఎ. ఎల్ ఎల్. బి గారిని మొన్నరాత్రి మెయిలులో వేలూరుకు తీసికొనిపోయిరి.

శ్రీకాకుళం

సెప్టెంబరు 21:— నిన్న కళింగపట్నం వాస్తవ్యుడు ఉ॥ వి॥ జిల్లా కాంగ్రెసుకమిటీ సభ్యులు శ్రీ కప్పగంతుల సుబ్బారావు బి. ఎ. బి. యల్. గారిని శ్రీకాకుళం పోలీసు సబుయిన స్పెక్టరు శ్రీ ఎ. వి. శిఖామణిగారు డిఫెన్సు ఆఫ్ యిండియా యాక్టు రూల్సు 34 (6) డి క్రింద ప్రభుత్వోద్యోగులకు తమ వుద్యోగమునకు రాజీనామాయిచ్చి స్వాతంత్రోద్యమములో చేరమని కోరుచూ లేఖను వ్రాసినందున్ను కళింగపట్నంలో అరెస్టుచేసిరి. నిన్ననే శ్రీకాకుళం జాయింటు మేజస్ట్రేటు శ్రీ డి. జె. సి. క్రాపీ ఐ. సి. యస్. గారు తమ బంగళాలో విచారించి 1 సం॥ కఠిన శిక్షయు "సి" క్లాసును యొసంగిరి. నిన్నటి రాత్రి ప్యాసంజరులో అల్లిపూర్ జైలుకు తీసుకువెళ్లిరి.

కళింగపట్నం పోస్టాఫీసు సంఘటనానంతరము అరెస్టుచేసిన 4 రుని కాక, యల్. బోడిగాడు సూరన్నాయుడు సూర్నప్పారావు యను యీ ముగ్గురను 395 ఇం. పి. కో క్రింద పల్లిపేట వాస్తవ్యులను అరెస్టు చేసిరి.

కిసాన్ నాయకుడు కాశీబుగ్గ వాస్తవ్యులు అబ్దుల్ రహిమాన్ ఖాన్ యనువాడు కొద్దు బుగ్గలో డిఫెన్సు ఆఫ్ యిండియా ఆర్డరూల్సు ప్రకారంఎరెస్టుచేయబడెను. పల్లి సారథి వాస్తవ్యులు శ్రీయుతులు లక్ష్మణస్వామి అప్పన్న అనువారలు పూండీలో నిన్నను అరెస్టుకాబడిరి.

అమలాపురం

సెప్టెంబరు 23:—

సెప్టెంబరు 6 వ తేదీని రాజకీయ కారణములచే అరెస్టుచేయబడిన జాస్తి వెంకటరమణయ్య చౌదరి, భమిడి విశ్వేశ్వరశర్మ, వాజపేయాజుల సుబ్రహ్మణ్యం, భూపతిరాజు సుబ్బరాజు, ఆకెళ్ల విజయరామదీక్షితులు, గోదావరి వల్లభేశ్వర రావుగారలకు ఒక్కొక్కరికి ఆరు మాసముల శిక్షయు 50/- రూపాల జరిమానాయున్ను అది చెల్లించకున్న మరి ఆరువారాల ఖైదును విధించుచు నిన్న సబ్ డివిజనలు మేజస్ట్రేటుగారు తీర్పు చెప్పిరి.

సబ్ కోర్టువద్ద పికెటింగు చేసినందుకు వేటుకూరు రామరాజుగారిని అరెస్టుచేసిరి. ఇచట ఆచరణలోనున్న 144 సెక్షను నుల్లంఘించినందుకు శ్రీ నడింపల్లి రామచంద్రరాజుగారి అరెస్టుచేసి సబ్ జెయిలులో నుంచిరి.

బారువ పంచాయితీబోర్డు అసమ్మతి

బారువ, సెప్టెంబరు 22:— మహాత్మా గాంధి మున్నగు నాయకుల అరెస్టుకు బోర్డు అధ్యక్షుని అరెస్టుకు అసమ్మతి దెలుపుచు నిర్బంధింప బడినదారిని విడుదలచేయవలెనని కోరుచు బారువ పంచాయితీ బోర్డువారొక తీర్మానము గావించిరి.

చెన్నూరు కేసు

రాకపోకలకు అంతరాయము కలిగించినట్లు నేరారోపణ

15మంది ముద్దాయిల విడుదల

కడప, సెప్టెంబర్ 22:— "ఈ కేసులోని ముద్దాయిలు కాంగ్రెసువారనికాని లేక శాసనధిక్కారోద్దేశముతో చెన్నూరువద్దనుండు కాజీపేకు అపాయము కలుగజేసిరని కాని ప్రాసిక్యూషన్ వారు రుజువుపెట్టలేదు. ఈ కేసులోని సాక్ష్యము చాల అత్యల్పముగా యుండుటయేగాక నిర్ధారణగా లేదు. పరస్పర విరుద్ధమై, ఆధారములేని సాక్ష్యముపై చర్య పుచ్చుకొనుట అపాయకరమను" భావములను కడప ఫస్టుక్లాసు సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారైన శ్రీ. వి. సత్యనారాయణగారు వెలిబుచ్చుచూ ఇండియా రక్షణచట్టము 35 (4), 35 (1) (బి) సెక్షనులపై భార్జి పెట్టబడిన చెన్నూరు గ్రామవాస్తవ్యులైన శ్రీ పి. వాసుదేవరెడ్డి, మరి 14 గురు ముద్దాయిలను ఈ దినము సాయంకాలము విడుదలచేసిరి. (స్వ. వి.)

వెదనిండ్రికొలను దోపిడికేసు శిక్షలు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 22:— వెదనిండ్రికొలను గ్రామంలో (తాడేపల్లిగూడెం తాలూకా) గత మాసం జరిగిన దోపిడిపందర్భమున యినటి సబుమేజస్ట్రేటు పువ్వల సత్యనారాయణగారు నేడు వార్జిచేయబడిన 87మరలో 7 రను విడుదల చేసిరి. ముగ్గురు స్త్రీలకు ఒకొకరికి ఒక మాసము శిక్ష; 77 రు పురుషులకు ఒకొకరికి ఆరేసి మాసములు కఠినశిక్ష విధించిరి.

(స్వ. వి.)

దర్శిపర్రుహత్య కేసు

ముద్దయికి ఉరిశిక్ష

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 22:— తాడేపల్లిగూడెం తాలూకా దర్శిపర్రు గ్రామంలో భూమిహక్కుగూర్చిన తగాదాలో తాలూకాపోలీసులో జవాను కొండా వీరన్న పాతూరి భీమడు అనునతని పొడిచినందుకు (భీమడు కత్తిపోట్లకు వెంటనే మరణించెను) అడ్డుపడిన భీమునికూతురై ఊబ వెంకికి బలమగాయము చేసినందున కొండా వీరన్న కేసు నమన్సుకు పంపగా జిల్లాసెషన్సుజడ్జి వెంకిని గాయపర్చినందుకు 3 సం. కఠినశిక్ష, భీమని హత్యకు ఉరిశిక్ష విధించారు.

ఎస్. కె. వి. కృష్ణావతారం గారు ముద్దాయితరపున వాదించెను. (స్వ. వి)

ఆంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశము

బందరు, సెప్టెంబరు 22:— ఆంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశము ఈ నెల 27 వ తారీఖున మధ్యాహ్నము 3 గంటల లగాయతు బందరు ఖోజిల్లీపేటలోని తూర్పు కృష్ణాజిల్లా ఆంధ్రసభ కార్యస్థానమున జరుగును.

ప్రొద్దుటూరు

సెప్టెంబరు22:—జస్టులమధుసు డెప్యుటీ కలెక్టరు,కడప జిల్లా కలెక్టరుగార్లు ఇచ్చటికి వచ్చి లూటీజరిగిన అంగళ్లను చూచి, మరల అంగళ్లుపెట్టమని చెప్పియున్నారు. అంగళ్లు తెరవబడియున్నవి. సుమారు 30 మందిని పోలీసువారు నిర్బంధించియున్నారు. పురప్రముఖులు ధాన్యమును సరసమగు గరల కమ్మంటకు యేర్పాట్లు జేయుచున్నారు.

ఇచ్చటికి 4 మైళ్ల దూరములో నున్న పెట్టిపల్లెగ్రామములో కొందరు జొన్నల గరిసెను తెరిచి దోచుకొన్నట్లు యీదినము వార్తవచ్చినది. తాలూపు సబుయిన స్పెక్టరు డెప్యుటీకలెక్టరు అచ్చటికివెళ్లియున్నారు.

నంద్యాల

సెప్టెంబరు 19:— యిచటి ప్రభుత్వోద్యోగులకు, ఉద్యోగమునకు రాజీనామాల నివ్వవలసినదిగా కోరు ఆక్షేపణకర కరపత్రములను పంచియుండినందులకు అరెస్టుజేయబడియుండిన ఎర్రగుంట్లగ్రామవాస్తవ్యులను శ్రీయుతే మాఖం సుబ్రాయుడు గారిని స్థానికజాయింటుమేజస్ట్రేటు అగు శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం ఐ. సి. యస్. గారు విచారించి, ఇండియా రక్షణ చట్టము క్రింద 1½ సంవత్సరముల కఠినశిక్ష(సి క్లాసు)విధించిరి.

మిలిటరి లారివలన ప్రమాదము

ఉయ్యూరు, సెప్టెంబరు 21:— సాయంత్రం 6-30 గం వేళ బెజవాడనుండి బందరునైపు వస్తున్న మిలిటరీ సోల్జర్ల లారీ ఉయ్యూరు సమీపములో ఒక మహమ్మదీయ ముదలివానికి తగిలి పడిపోగా ఆ లారీలోనివారు ఆదెబ్బతిన్నవానిని లారీపై జేసుకొని ఉయ్యూరు మిషన్ హాస్పిటల్‌కు తీసుకునివచ్చినారు. పురుషులను యిచ్చట వైద్యముచేయబడుచున్న హాస్పిటల్‌వారు చెప్పగా బెజవాడ హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లుమా ఉయ్యూరు పోలీసు స్టేషనులో రిపోర్టు చెప్పి వెళ్లినారు.

(స్వ. వి.)

తాత్కాలిక ప్రభుత్వం

(1-వ పేజి తరువాయి)

గ్రెసు ముస్లింలీగు పార్టీల నాయకులు పట్టుబట్టకుండా వుండేలాగు మీరు గట్టి ప్రయత్నమును చెయ్యవలెను. దేశంలో ప్రజలలో అత్యధిక సంఖ్యాకులకు సంతృప్తికరమైన తాత్కాలిక ప్రజాప్రభుత్వము నేర్పరచుటకు యీ మూడుపార్టీలవారున్ను కలసి పంటనే గట్టి ప్రయత్నమును చెయ్యవలెను. ఇందునిమిత్తము గాంధీతో మాటలాడుటకు అనుమతి నియ్యవలెనని మహాసభ పక్షమున మీరు మళ్లీ రాజప్రతినిధిని కోరవలెను. ఈసారి రాజప్రతినిధి అంగీకరిస్తాడేమో. అంగీకరించనని యెవ్వరైనా నిర్ధారణగా చెప్పగలరా? మీరు మళ్లీ జిన్నాగారితోకూడా రాయబారములను జరుపవలెను. పాకిస్థానుచిమయములో జిన్నాగారు మొండిపట్టు పడుతూ వున్నట్లు కనబడుతున్నప్పటికిన్ని చివరకు జిన్నాగారుకూడా అంగీకరించవచ్చును.

తాత్కాలిక ప్రభుత్వం

"ప్రస్తుతము దేశములో తాత్కాలికముగా ప్రజాప్రభుత్వము నేర్పరచుటవల్ల యుద్ధము ముగిసిన విమ్మట పాకిస్తాను సంగతి ఆలోచించుట కేవిధమైన అభ్యంతరమున్ను కలుగదు. జాతీయ ప్రభుత్వములో పాల్గొనుటకు కాంగ్రెసువారంగీకరిస్తే సరే. వారంగీకరించకపోయినా కూడా తాత్కాలికముగా తక్కిన అన్నిపక్షముల ప్రతినిధులతోను కూడిన ప్రజాప్రభుత్వము నేర్పరుచుటలో మహాసభవారు ముస్లింలీగువారికి సువర్ణపూర్వకంగా సహాయం చేస్తారు." అని మీరు జిన్నాగారికి వాగ్దానము చేసిన యెడల మీ సూచనలకు జిన్నాగారు కూడా అంగీకరించవచ్చును. ప్రస్తుతము దేశములో యేర్పడిన స్థితిగతులనుసరించి జిన్నాగారు కూడా చాలా విచారిస్తూనే వున్నారని నేను నిర్ధారణగా చెప్పగలను. దేశంలో అంగారు యింకా చాలా అధికముకాకుండా చేయుటలో తాను తోడ్పడగలిగినటయితే అందుకు జిన్నాగారు చాలా సంతోషిస్తారు.

గట్టిప్రయత్నమును చెయ్యవలెను

గాంధిగారున్ను జిన్నాగారున్ను మీ సూచనల కంగీకరించేలాగు చేయుటకు మీరు శక్తివంచన లేకుండా ప్రయత్నము చెయ్యవలెను. అప్పటికిన్ని గాంధీగారున్ను (కాంగ్రెసు) జిన్నాగారున్ను (ముస్లింలీగు) మీ సూచనలను తిరస్కరించిన యెడల "ఈ రెండు పార్టీల వారున్ను ప్రజాప్రభుత్వములో చేరుటకంగీకరించే వరకున్ను తక్కిన పార్టీల వారందరున్ను కలసి ప్రజాప్రభుత్వము నేర్పరుచుటకు మీరంగీకరిస్తారా?" అని మీరు బ్రిటను దొరతనమువారి నడగవలెను. కాంగ్రెసువారంగీకరించకపోయినా ముస్లింలీగువారైనా అంగీకరిస్తే దీనికి బలం చాలా అధికమవుతుంది. గనక మీ రీవిషయంలో ప్రబలతమైనప్రయత్నమును చేసితీరవలెను. ఇప్పటికు దేశీయులందరున్ను పూర్తిగా అసహాయస్థితిలో వున్నారు. నాయకులు వెంటనే అపస్థంభమును తొలగింపవలెనని ప్రజలందరూ కూడా అత్యధికముగా కోరుచున్నారు. మిక్కిలి ప్రమాదకరమైన ప్రస్తుత స్థితిలోకూడా పార్టీలనాయకులు తమపార్టీల కుయుక్తులకే ప్రాముఖ్యను నిచ్చేయడల ప్రజలు వారి నెంతమాత్రమూ క్షమించరు.

తాత్కాలిక ప్రభుత్వ విధానము

దేశంలో వెంటనే తాత్కాలికముగా ప్రజాప్రభుత్వము నేర్పరుచుటకు బ్రిటను దొరతనమువారికిన్ని యిండియాలో వివిధ పార్టీలవారికిన్ని కలుగవలసినసమాధానమును గురించి నాయకులందరున్ను మిక్కిలి శ్రద్ధగా ఆలోచించక తప్పదు. ఈ విషయమును గురించి భారతశాసన సంఘముల సభ్యులలో చాలామందితో నేనాలోచించాను. వారందరున్ను కలసి సూచించిన స్కీము నీ దినమను విపరిస్తున్నాను.

(1) రాజప్రతినిధికార్యసంఘమే అన్ని పక్షములప్రతినిధులతోను కూడి నప్రజాప్రభుత్వముగా యేర్పడవలెను. ఇది ఒకమంత్రివర్గముగా వుండవలెను. ఈ మంత్రివర్గము బ్రిటను దొరతనముకే బాధ్యముగా వుండవలెను గాని, భారత శాసనసంఘములకు కూడా అనుగుణముగా వుండవలెను.

(2) దీనిలోని సభ్యులలో భారతప్రధాన సేనాని ఒక్కడు తప్ప తక్కినవారందరున్ను భారతీయులుగానే వుండవలెను. దీనిలో ప్రధాన సేనాని అసాధారణ సభ్యుడుగా వుండవలెను. ఈలాగు జరుగుటకు యిండియాప్రభుత్వచట్టములో కొద్దిమార్పు జరగవలెను.

(3) యుద్ధ సన్నాహములన్నీ కూడా ప్రధాన సేనాని నిర్ణయముప్రకారమే జరుగుతూవుండవలెను. దీనికి అభ్యంతరముకలుగని పద్ధతిని కెనడా ఆస్ట్రేలియా దేశములలో దేశరక్షణమంత్రులకు గల అధికారములన్నీ యిండియాలో కూడా దేశరక్షణమంత్రికి వుండవలెను.

(4) తాత్కాలిక ప్రభుత్వము నేర్పరుచుట కంగీకరించే అన్నిపార్టీలవారున్ను కలసి ఒకరిని నాయకునిగా యెన్నుకోవలెను. ఈ ప్రభుత్వములో వుండవలసిన వివిధ పార్టీల ప్రతినిధుల సంఖ్యనుకూడా అన్నిపార్టీలవారున్నుకలసి నిర్ణయించవలెను. ఈ పార్టీల సభ్యులలో తగినవారితో మంత్రివర్గము నేర్పరచవలెనని రాజప్రతినిధి యీ నాయకుని కోరవలెను.

(5) రాజప్రతినిధి కిన్నీ మంత్రులకున్ను ముఖ్యములైన విషయములలో అభిప్రాయభేదములు కలిగినప్పుడు మంత్రులందరూ కూడా రాజీనామా నియ్యవలెను. ఇందుకు మంత్రులందరున్ను మొదటనే అంగీకరించవలెను.

(6) రాష్ట్రాలలో కూడా యీ పద్ధతి ప్రకారమే తాత్కాలిక ప్రభుత్వములు లేక మంత్రివర్గములు యేర్పడవలెను.

(అ. ప్రె.)

జార్జిటవును పోలీసుకోర్టు

మదరాసు జార్జిటవును పోలీసుకోర్టు ఇపుడు ఎగ్మూరుకి మార్చబడియుంది. తిరిగి దీనిని జార్జిటవునకు మార్చుటకు ప్రభుత్వం వారు నిశ్చయించిరి.

బహిష్టు, గర్భము నీ కారణములే నైదవను 4, 5, మాసములలో నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్రావంటు రిజిష్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.

సంతాన నిరోధము "పర్యతి" గర్భస్రావంటు రిజిష్టర్డు గర్భస్రావము, అరోగ్యమును, దెరవక నక్రమ ప్రసవమును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తాత్కాలికముగా రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో బ్రాయుడు.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A.P.M.)Calcutta
Phone South 308.

చర్మాసబ్బులు

వాడుడు.

"ఇందులో క్రొవ్వు చేరదు. ఇవి చేపోత సబ్బులు. పూర్తిగా స్వదేశీవి.

ఆర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)

బాప్రసిద్ధౌషధములనుఒకసారివాడిచూడుడు:

1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు సెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

గుఱ్ఱం మార్కు
అహ్మదాంజనము
బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

అరుదైన అరేబియాదేశపు రహస్యం. సత్యం, తత్వజ్ఞానంతో నిబిడీకృతమైంది. ఒక్క మోతాదుతో మీకు దాని శక్తిసామర్థ్యాలు తెలుస్తవి. దీనిని వాడి లాభం పొందండి.

AHMEDANJAN DEPOT,
BEZWADA.
అహ్మదాంజన్ డిపో, బెజవాడ.

GRIMAULTs SYRUP
గ్రిమాల్ట్స్ సిరప్
బిడ్డలకు యువకులకు
కళ్లులు-కొక్కుపకీళం-కొంప-కైత్యం-వగుంచేస్తుంది. క్షయవ్యాధికుంచి కాపాడుతుంది.
DISTRIBUTORS FOR INDIA SMITH STANISTREET & Co. Ltd.
BOMBAY • CALCUTTA

అజీర్ణానికి
యేమి చేతును?

ఒక్కగ్లాసు ఆండ్రూస్ లివర్‌సాల్టును సేవించి ఆరోగ్యముగా నుండుడు. మీరు తిను ఆహారము వంటపట్టును. అజీర్ణము, మలబద్ధము, పోగొట్టుకొనుడు. అజీర్ణమునకు ముఖ్యకారణమగు పదార్థమును సరచేసి, పొట్టను కుదుటపర్చును. బాధ కల్గించు కల్మషములను పోగొట్టి పేగులను పరిచేయును.

అంతర్శుచికి ప్రతిదినము వాడుడు.

ఆండ్రూస్ లివర్ సాల్టు

104

ANDREWS LIVER SALT

దీనిని మీరు తప్పక చదువవలెను! ముఖ్య హెచ్చరిక!!

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

అదృష్టవశాత్తుగ పెద్దవారలలో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నా మీద అతనికి కరుణ గలిగినది. నేను అతనికి నా దేహస్థితిని పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక మందును, పై పూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను, అట్లే మూలికలను తెచ్చి, అతని యెదుటనే పై రెండు మందులను తయారుచేసి, ఉపయోగించుటకు మొదలు పెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులును సేవించిన వెంటనే యిండియ స్కూలనను నిలిచెను. అయినను మహాత్ముడు చెప్పిన విధముగ 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనశక్తి గలిగెను కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. ఈ మందును యింకను అనేకులకు యిచ్చి పరీక్షించుటచే యిది ఒక దివ్యఔషధమని ఋజువయ్యెను.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/- పైపూతకు ఉపయోగించు తైలము రు. 3/8/-

వీటియందు హానికలుగజేయు మందులు చేర్చలేదు. ముసలివారు ఉపయోగింపతగినది విదేశ ఆర్డరులతో అడ్వాన్సు పంపవలయును.

గ్యారంటి:—ఈ మందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను. పేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేసెదరు.

ముఖ్య గమనింపు:—నరముల బలహీనతచే బాధపడుచున్న ఒకరోగికి మీ ధాతుపుష్టిమాత్రలను వాడి, అవి మిక్కిలి గుణవంతమైనవిగా తెలుసుకొంటిని. ఆరోగికి మిక్కిలి తృప్తికరముగా నయమైనది.

డాక్టర్ శ్యామారావు, మద్రాసు:—నరములబలహీనతచే బాధపడుచున్న ఒకరోగికి మీ ధాతుపుష్టిమాత్రలను వాడి, అవి మిక్కిలి గుణవంతమైనవిగా తెలుసుకొంటిని. ఆరోగికి మిక్కిలి తృప్తికరముగా నయమైనది.

మేనేజరు, మైమాగజైను, మద్రాసు:—నేను బాటాలలోని డర్-యుల్-షాఫా గోలియన్ కార్యస్థానమును చూచి సంతసించితిని. పేలకొలదిగా యోగ్యతాపత్రములను చూచితిని.

డాక్టర్ ఎస్. కే. యిమాం, మున్సైనాబాద్:—ఈ ఔషధము పోయిన ధాతుపుష్టిని తిరిగి చేకూర్చును.

ది. డబ్లియు. నారిస్‌గారు, పూనా:—ఈ ఔషధము, ప్రశస్తమయినదిగా కనుగొనబడినది.

హకీం అండ్ వైద్, పిటి. ఎ. ది. శర్మ, బిలాట్ షరీఫ్:—క్రూరతవలన కలిగిన సంకటములకు యీ ఔషధము గ్యారంటీయైన నివారిణి ఈ ఋతువు అలుతువను విచక్షణలేకుండ యెప్పుడు వాడవచ్చును.

హకీం ఎ. వౌచ్, ఖాన్, జహంగిరాబాదు:—అతిమూత్రవ్యాధికి, ధాతుపుష్టిలోపమునకు మీ ఔషధము అద్భుతముగా పనిచేయును.

కె. ఎల్. గుప్తాగారు, బి. ఏ., కరాచీ:—ఈ ఔషధము నా దూకమును హెచ్చించినది. ఇది మంచి రక్తమును వృద్ధిచేయును.

వివరములకు:—మానేజరు: The Manager,
DARUL - SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA. PUNJAB.
దరుల్ - షాఫా గొలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

జీవితపు ఖర్చులు
వెరిగిపోయిన
యీ దినములలో
Glaxo గ్లాక్సో
ఇంకను బిడ్డలకు
మిక్కిలి పోడిమి గల
ఆహారమై యున్నది.

యజమానులు ఖరీదును హెచ్చింపలేదు

నవాబుగంజి అల్లరులు-కాల్పులు

కలకత్తాలో ట్రాంకారుకు నిప్పు

బెంగాలురాష్ట్ర పరిస్థితి

(అసోసియేటెడ్ ప్రెస్)

ఢాక్కా, సెప్టెంబరు 23:—

ఢాక్కాకు 18 మైళ్ల దూరంలో ఉన్న నవాబుగంజిలో ఆదివారపు సాయంత్రం పోలీసువారు నిన్న సాయంత్రం శుపాకుల గాల్పులనుబట్టి వచ్చెను. అందువల్ల ఒకరు చనిపోయి, పలువురు గాయములతగిలెను. ఒక పోలీసు కానిస్టేబిలుకు జనం తిరుగు బాటు నూలంగా బలమైన గాయములు తగిలెను. అతడు ఆసుపత్రికి తీసుకొనిపోవుచుండగా చనిపోయెను.

ఈ కాల్పులు జరగటానికి యెంతు కవసరము గల్గినదనుటే నవాబుగంజి పోస్టాఫీసు మీద పోలీసుస్టేషనుమీద దాడిచేయమని పెద్ద గుంపు శ్మశానంవద్దగ చేరెను. దావా ఆఫీసరకు యిది తెలియగానే పోలీసు ఘాటుతో అక్కడికి పోయెను. దారిలో వేయుమంది గుంపు నాటుబాంబులతో, కత్తులతో, లాఠీలతో కనబడెను. సబ్ ఇనస్పెక్టరు దాని సమ్రమసంఘంగా ప్రకటించి అందరికి వెళ్లిపోవలసిందిగా కోరెను. దాని మీద ఆ గుంపు పోలీసులపై కత్తులు, ఇటిక ముక్కలు విసరవారంభించిరి. ఒక కానిస్టేబిలుకు కొయ్యమీద కత్తి దెబ్బలగిలెను. అప్పుడు సబ్ ఇన్ స్పెక్టరు కాల్పుడు తరువు చేసెను. గుంపు చెల్లాచెదరై పోయెను కాని మరల చేరి పోలీసువారిపైబడెను. మరి రెండు కాల్పులు కాల్చిరి. దానితో ఒకరు చనిపోయి, చాలామందికి గాయములు తగిలెను. తరువాత గుంపు చెదరిపోయెను.

పోలీసువారు చాలామందిని అరెస్టుచేసి ఆయుధాలను, కేళవాళీ బాంబులను పట్టుకొనిరి.

ఢాక్కాలో కొన్ని స్కూళ్లకింకా పిల్లలు పోవటం లేదు. ఇప్పటికి రెండు హైస్కూలు ఆఫీసు కదలబెట్టబడెను.

ట్రాంకారుకు నిప్పు

కలకత్తా, సెప్టెంబరు 23:—

ఇవ్వాళ ఉదయాన్నే పట్నంలో ఒక చోట పెట్రోలు లైనులను తీసేసినట్లును, అక్కడే ట్రాములు నడపటానికి పైన ఉండే వైరులను కత్తించినట్లును తెలియుచున్నది.

రాష్ట్రపతి అసెంబ్లీలో ఒక ట్రాంకారుకు నిప్పంటించిరి. కాని పోలీసువారు ఆ బండికి యెక్కువనష్టం కలక్కముందే ఆర్పివేసిరి.

స్పేనలు బ్రాంచి పోలీసువారు పట్నంలో అయిదుచోట్ల సోదాచేసి నల్గురను అరెస్టుచేసిరి.

పోస్టాఫీసుపై దాడి

మున్షిగంజి, సెప్టెంబర్ 22:—

బాలియా సబ్ పోస్టాఫీసుపై సోమవారం ఉదయం 30 మంది పడి ఆఫీసుగదితలుపులు బద్దలుగొట్టి లోపల రికార్డులను తగులబెట్టిరి. టెలిగ్రాఫు కాస్టేయంత్రములకు నష్టము కలుగజేసిరి.

విద్యార్థుల సమ్మె

బెరహంపూరు, సెప్టెంబరు 22.—

తోడి విద్యార్థిని ఇండియా డిఫెన్సు రూల్సుకింద అరెస్టుచేసినమీదట కృష్ణనాథ్ కాలేజి విద్యార్థులు సమ్మెజేసి, కాలేజి గేట్లవద్ద పికెటింగుచేయుచున్నారు.

జిల్లా స్కూలు మూత

బానారా, సెప్టెంబరు 22:—

సెప్టెంబరు 16 నుంచి కాలేజి విద్యార్థులు చేస్తున్న సమ్మె యితర విద్యాలయాలకుగూడా పాకింది. కొన్నింటిమీద జాతీయ పతాకాలను కట్టిరి. పికెటింగు బ్రహ్మాండంగా సాగటంతో జిల్లా స్కూలు విద్యార్థులలో పలికి పోవకాశం లేకపోవటంతో హెడ్ మాస్టరు రెండు మాసాలపాటు స్కూలు మూసివేసిరి.

చక్రధరపూరు బి. యన్. రైల్వే హైస్కూలు విద్యార్థులు కొందరు అయిదు రోజులనుంచి బడిమానిరి. అరెస్టు లేమీన్నీ జరగలేదు.

జెస్సూరు రైలుస్టేషను గదికి నిప్పు

కలకత్తా, సెప్టెంబరు 23:—

బెంగాలు ఆసాం రైల్వేలైనుమీదనున్న జెస్సూరు రైలుస్టేషనుపై యీ ఉదయం కొందరు పడి ఒకగదికి నిప్పుపెట్టి అందలి రికార్డులను కొన్నింటిని నాశనము జేసినట్లు వార్త వచ్చినది. నిప్పు వెంటనే ఆర్పివేయబడెను.

సాముదాయిక జరిమానాలు

కలకత్తా, సెప్టెంబరు 23:—

బెంగాలు - గవర్నరుగారు నూల్టాజిల్లా హరిశ్చంద్రపూరు పోలీసుస్టేషను ఆవరణలో ఉన్న కొన్ని గ్రామాలమీద అయిదువేలు సాముదాయిక జరిమానా విధించుచు ఉత్తరువు జేసిరి. ఈ జరిమానా కొందరు చెల్లించనవసరములేదని ఉత్తరువు చేయవచ్చును.

ఆయుధముల స్వాధీనము

బాలూరుఘాటు(దినాజపూరు), సెప్టెం 22:-

బాలూరుఘాటు యూనియనులో ఎవరి దగ్గర తుపాకులు, ఆయుధములు ఉన్నా వారంతా వాటిని యిచట సబ్ రిజిస్ట్రారీలో ఒప్పజెప్పవలెనని ఇండియా డిఫెన్సు రూల్సుకింద ఆయా యజమానులకు ఉత్తరువు చేయబడెను.

సరోజరంజన ఘటర్జీ అనేఆయనచరాస్తి నంతను పోలీసువారు జిల్లామేజస్ట్రేటు ఉత్తరువుప్రకారం స్వాధీనం చేసుకొనిరి. ఘటర్జీ కనబడలేదు. ఆయన ఉండే సమస్తికుటుంబము యింట్లో అతని గదులు రెంటికి సీలు వేసిరి. అతనిని పట్టుకున్నవారికి బహుమతి యిస్తామని ప్రకటింపబడెను.

ఇక్కడ కాంగ్రెసు కమిటీ ఆఫీసు పుస్తకాలు, రికార్డులను సామాను స్వాధీనం చేసుకొని పోలీసువారు ఆఫీసుకు సీలు వేసిరి.

బొంబాయి రాష్ట్రం

శివాజీపార్కువద్ద లాఠీచార్జి

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, సెప్టెంబర్ 23:—

శివాజీ పార్కువద్ద సాయంత్రం 6-30 గంll సభికీయ ప్రయత్నములు జరుగగా పోలీసువారు వచ్చి లాఠీచార్జి చేసి చెదరగొట్టిరి. ఒకరికి గాయములు తగిలెను. ఒకరిని అరెస్టుచేసిరి. లాఠీచార్జితో ఆవేశంవచ్చి కాబోలు ఆజనం మారంనుంచి పోలీసులపై రాళ్లు వేయసాగిరి. పోలీసువారు వారిని వంట తిమిరెండుగంటలసేపు కష్టపడవలసి వచ్చెను. రాళ్లు పడుతూనే ఉండెను. అందువల్ల నల్గురు పోలీసు ఆఫీసర్లకు యెనిమిదిమంది కానిస్టేబిల్సుకు గాయాలు తగిలెను. ఆ గుంపులో కొందరకు లాఠీదెబ్బలను తగిలెను.

పోలీసుస్టేషనుపై దాడి

థ్రోచిజిల్లా వేదాచి పోలీసు స్టేషనుపై 70 మంది పోయి నిన్న దాడిచేసినట్లును తుపాకిదెబ్బలో ఒక పోలీసువానికి గాయములు తగిలినట్లును బొంబాయిప్రభుత్వం ఇవ్వర్మేమను డైరెక్టరు ప్రచురించెను.

అహమ్మదాబాదుజిల్లాలో బావ్లా రైలుస్టేషనువద్ద తిరుగుచున్నవారిపై అనుమానముచేత పోలీసుపారా అతను తుపాకుల గాల్పుగా ఒకరికి గాయములుతగిలినట్లును ఆప్రచురణలో గలదు.

నవభారత్ ముద్రణాలయం సోదా

అహమ్మదాబాదు, సెప్టెంబరు 23:—

పోలీసువారు నవభారత్ ముద్రణాలయాన్ని నేడు సోదాచేసి "షాహీదు ఉమాభాయి" అనే కరపత్రం వేయికాపీలు పట్టుకొనిరి.

అహమ్మదాబాదు మునిసిపాలిటీస్కూలు బోర్డువారు ప్రైమరీస్కూళ్లను కాలనిర్ణయం లేకుండా మూసిఉంచటానికే నేడున్ను తీర్మానించిరి.

పూనాలో లాఠీచార్జి

పూనా, సెప్టెంబరు 23:—

వెంగుర్లలో ఒకవిద్యార్థి ఉపన్యసిస్తున్న సభను చెదరగొట్టటానికి పోలీసువారు లాఠీచార్జి చేసినట్లు తెలియుచున్నది.

కురుండ్వాడులో పెల్లిగ్రాఫు వైరులను కోయప్రయత్నించగా చాలామందిని అరెస్టు చేసినట్లు తెలిసినది. సాముదాయిక జరిమానాల ఆర్డినెన్సుగూడా యీ సంస్థానంలో ప్రవరింపబడెను.

అహమ్మదు నగరులో ఏ. ఇ. సొసైటి హైస్కూలు టవరుమీద యెవరో త్రివర్ణ పతాకమును ప్రేలాడగట్టిరి.

సంగ్లీ తాలూకా కాంగ్రెసు సంఘము కార్యదర్శులను, పూరేగింపు జరిపి నిషేధపుటుత్తరువు నుల్లంఘించినందుకు అరెస్టుచేసిరి.

మొదటి నేరమని ముస్లిములనిడుదల

కరడులో క్రి. ప్రొ. కో. 144 సెక్షను నిబంధనలను అతిక్రమించినందులకు అయిదుగురు మహమ్మదీయులపై చార్జిపెట్టగా, కరడు ఫస్టుక్లాసు మేజస్ట్రేటు యిది ప్రథమపర్యాయము గాబట్టి హెచ్చరికతో వదలివేయుచున్నామని వదలివేసిరి.

బాంబులచేనీ పరికరములతో అరెస్టు

బొంబయి, సెప్టెంబరు 23:—

రణరాజసింగు బలవంతసింగు ఠాకూరు అనే ఒక సం. రా. భిక్యూను దాదరు రైలుస్టేషనువద్ద నాసిక్ బండిలో యెక్కబోతుండగా పోలీసువారు అతనిని పట్టుకొని పక్కచుట్ట సోదాచేసిరి. అందులో చిచ్చు పరికరాలు ఉండెను. అతనిని పోలీసువారు ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుయెదుట హాజరు పరచగా రిమాండు చేసిరి. మేజస్ట్రేటుగారు యెందుకీ చిచ్చుపరికరాలని అడిగితే నేను బాంబులు చేయాలనుకున్నాను. అని ఠాకూరు జవాబు చెప్పెను.

కాంగ్రెసు ఆఫీసు సోదా

రంగపూరు, సెప్టెంబరు 22: —

ఇక్కడ కాంగ్రెసుకమిటీ, కృషిక సమితి ఆఫీసులను నిన్నసాయంత్రం పోలీసువారు సోదాచేసిరి. ఆక్షేపణీయమైన దేమియును పట్టుకొనలేదు.

కాంగ్రెసు ఆఫీసుల సోదా

మైమెన్సింగు, సెప్టెంబరు 22:—

మైమెన్సింగు జిల్లా కాంగ్రెసు సంఘ కార్యాలయమునకు పోలీసువారు సీలువేసి ఒక కాన్ స్టేబిలును గేటువద్ద పహారాఉంచిరి.

జెస్సూరు జిల్లాకాంగ్రెసు ఆఫీసును పోలీసువారు సోదాచేసి అందున్న ఆస్తిని పట్టుకొనిపోయి తలుపు తాళంబెట్టి సీలు వేసిరి.

బెంగాలురాష్ట్ర కాంగ్రెసు సభ్యుడు మోహన్లాలు చటర్జీకి అక్రమపు ఊరేగింపులో పాల్గొన్నందుకు ఆరుమాసములు కఠిన శిక్ష విధింపబడెను.

ఆసామురాష్ట్రం

సాముదాయిక జరిమానాలు

గౌహతి, సెప్టెంబరు 22:—

బారుపేట సబ్ డివిజనులో అనేక గ్రామాలమీద ఒకలక్షరూపాయలసాముదాయికపు జరిమానా విధించుచు ఆసాం గవర్నరుగారుచేసిన ఉత్తరవు గెజెటులో ప్రకటింపబడెను.

కామరూప్ జిల్లాలో సెప్టెంబర్ 5 నుంచి ఊరేగింపులు జరుపరాదని ఉత్తరువు పొందనిదే చేయరాదని ఇండియా డిఫెన్సురూల్సు క్రింద ఉత్తరవు చేసిరి.

సిల్హెటులో బాలికల హైస్కూలువద్ద పికెటులు చేసినందుకు నలుగురు కాంగ్రెసువారులను 21వ తేదీ అరెస్టుచేసిరి.

సం॥ రాష్ట్రములు

కాశీపరిస్థితులు

కాశి, సెప్టెంబరు 23:—

కాశీపట్నంలోను జిల్లాలోను ఆగస్టులో ఒకవారం అల్లరుల తరువాత అంతాశాంతంగానే ఉన్నది. ముఖ్యమైన టెలిఫోను సంబంధం అపుడు తెంచివేసింది బాగుచేయబడెను. ఇపుడు టెలిఫోను లన్నీ బాగానే పనిచేస్తున్నవి. హిందూవిశ్వవిద్యాలయము, సెంట్రలు హిందూ స్కూలుతప్ప మిగిలినస్కూళ్లు అన్నీ మామూలుగా పని చేస్తున్నవి.

మధ్యరాష్ట్రములు

అ. భా. చరఖాసంఘ కార్యాలయం సోదా

వార్ధా, సెప్టెంబరు 23:—

పోలీసువారు అ. భా. చరఖాసంఘ కార్యాలయాన్ని మరి నాలుగు స్థలాలను సోదాచేసిరి. కాని ఆక్షేపణీయ కరమైనదేమియు దొరకలేదు. ఒక చోటమాత్రం కొన్ని అనంగీకార ప్రకటనలను పట్టుకొనిరి (యు. ప్రె.)

బీహారు రాష్ట్రం

పాట్నా, సెప్టెంబరు 22:—

బీహారు పరిస్థితినిగురించి నేడు ప్రభుత్వం వారొక ప్రకటనచేయుచు పాలిగంజిలో యిద్దరిపద్ద తుపాకులను పట్టుకొని వారిని, విడదల జేయబడెనని అడ్డుపడ్డవారిని తానాకు తీసుకొనిపోయిరని తెలుపుచున్నారు. గయలో రెండుచోట్ల యెవరో తీగలు కోసినట్లు తెలిసినది. ముజఫర్పూరులో రివాల్వరు తయారుచేస్తున్నందున మాహియారా గ్రామంలో యిద్దరిని పట్టుకొనిరి. మన్గుభాయి సబ్ డివిజనులో 49,807 రూపాయలున్ను సమస్తిపూరు సబ్ డివిజనులో 32 వేల 4 వందలలో 9 వంతులును సాముదాయికపు జరిమానా వసూలయ్యెను.

సింధురాష్ట్రం

కరాచీ, సెప్టెంబరు 23:—

కాలేజి సమ్మెవిషయ మేమిన్ని పరిష్కారముకాలేదు విద్యార్థులీ ఉదయం గూడా పికెటింగుచేసిరి.

ఒక పోలీసు కాన్ స్టేబిలు లంచం పుచ్చుకున్నాడనే నేరానికి హైదరాబాదు మార్షలు లాకోర్టువారు 10 సంవత్సరముల కఠినశిక్ష విధించిరి.

(అ. ప్రె)

కీ॥ శే॥ సర్ కె. వి. రెడ్డి నాయుడుగారు

మదరాసు ఆంధ్రుల సంతాపము

మదరాసు, సెప్టెంబరు 24:—

చెన్నపురి ఆంధ్రమహాసభయందు నిన్న సాయంకాలం సి. బ., పి. వెంకటరమణ రావునాయుడుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగెను.

అధ్యక్షుడు మేయరు చక్రరయ్యశెట్టి, రా॥ బి॥ యం. నరసింహం పంతులు, సామి వెంకటాచలంశెట్టి, ఆర్. మదనగోపాలు నాయుడు, బి. వి. నారాయణస్వామి నాయుడు, చల్లా జగన్నాథంగార్లు రెడ్డి నాయుడుగారి మరణమువల్ల ఏర్పడిన నష్టమునుగురించి మాట్లాడిరి.

నాయుడుగారి మరణమునకు విచారము తెలుపుచు తీర్మానం గావింపబడెను.

మద్రాసు కార్పొరేషను

మదరాసు కార్పొరేషను సంఘం 22 వ తేదీ సమావేశమునందు సర్ కె. వి. రెడ్డిగారు మరణమునకు విచారం తెల్పుచు తీర్మానించి, ఐదునిముసాలు సభ నిలుపుజేసిరి

ఉద్యోగుల మార్పులు

సెప్టెంబరు 23:—

ఎన్. ఎస్. రామయ్యగారు విశాఖపట్నం డిప్యూటి కలక్టరుగ నియమింపబడిరి. అక్కడనున్న పి. వి. చలపతి మదల్యారు సెలవొసంగబడిరి.

ప్రతివారికి అవకాశం వుంది

గడచిన సంవత్సరాల్లో ఆదా చేయటానికి అతి జాగ్రత్తతో మీరు పన్నిన మార్గాలన్నీ తారుమారైనా ఫరవాలేదు.

ముందు పది లేక పదిహేను సంవత్సరాలవరకు డబ్బు గడించటానికి శక్తిగల ప్రతివారు అర్జన ఎంత తక్కువగావున్నా సరే, రానున్న వృద్ధాప్యానికి భయపడ నక్కరలేదు. వారిసంపాదన ఒహు కొద్దిగావున్నా జీవితంలో ఆర్థికసాఫల్యమును పొందుతారు. మేము పన్నిన పాలసీమార్గాలే వాటిని బుజువుపర్చుతాయి.

ఇండియాలో, మిలిటరీకి సంబంధించనట్టి యితర ఉద్యోగులకు, జారీచేసిన, అన్నిపాలసీలు యుద్ధము తదితర అపాయము లన్నిటికి రక్షణయొసగును. అదనపు ఛార్జీ యేమి లేకుండానే పాలిసీలు జారీ చేసిన తక్షణమే యీ రక్షణ అమలులోకి వస్తుంది.

యునైటెడ్ ఇండియా ప్రావిడెంట్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,
'యునైటెడ్ యిండియా లైఫ్ బిల్డింగ్.'
ఎస్ప్లనేడ్, మద్రాసు.

నూలుస్థలాయి

యూరన్ కమిషనరు సలహాదార్ల నియామకము

మద్రాసు, సెప్టెంబరు 22 —

లైసెన్సుల మూలకముగా నూలు సరఫరా చేయు స్కీమును అమలుపరుచుటలో యూరన్ కమిషనరుకు తోడ్పడుటకు ఒక సలహాసంఘ మేర్పరుప ప్రభుత్వమువారు నిశ్చయించి యుండిరి. ఈ సంఘములో 4 గురు గాక ఆగ్గురుండవలెనని యూరన్ కమిషనరు సూచింపగా, ప్రభుత్వమువారంగీకరించిరి. ఈ సంఘములో నీక్రిందివారు నియమింపబడినట్లు ఒక ప్రకటన తెలుపుచున్నది.

కె. ఎస్. జోకోగారు (మధురమిల్లులు)

జనాబ్ ఎస్సాహెబ్ జీవాసాహెబు బహద్దూర్ (మద్రాసు)

దివాన్ బహద్దూర్ కర్తృసభాపతి మొదల్యారుగారు (కోయంబత్తూరు)

శ్రీ కె. సుందరరామయ్యర్ బి. ఏ. మద్రాసు నూలు వర్తకుల సంఘాధ్యక్షుడు (మద్రాసు)

శ్రీ మానాని సోమప్పగారు, బళ్లారిజిల్లా నేత గాండ్రపరపతిసంఘాధ్యక్షుడు.

శ్రీ డి. రమాకాంతరావుగారు మద్రాసు చేనేత గాండ్ర సంఘాధ్యక్షుడు, నిడుబ్రోలు, గుంటూరుజిల్లా.

పుస్తకములు

దగవర్గిత - డైలిత్ - కొరాన	రూ. 4-0-0
ఋతుపురుషుల జీవితములు	,, 2-0-0
శ్రీ కృష్ణచైతన్యచరితము	,, 2-0-0

మూడు ఒకేసారికొనువారికి రు. 6-0-0 మాత్రమే పోస్టేజి రు. 1-6-0 వేరు.

వి. వి. రత్నశర్మ, దుర్గాగ్రహారం, బెజవాడ.

గర్భ బహిష్టు

నివారణకు, దంపతి-కలు, వారి లేక డా, నిశ్చయముగా నివారణయగును. శాశ్వతముగా అయుటకు రు. 4-4-0. శాశ్వతముగా 6 మాసములకు రు. 1-4-0. స్రావము, సులభమయిన ప్రసవము. 24 గంటలలో పూర్తిస్రావము. వెల రు. 2-5-0. శాంత్రాబ్రహ్మ తిరిగి వచ్చుట. రిజిస్టర్డు మార్కు కరపత్రమును చూడుడు. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri)
Branch:70, CORNWALLIS ST., Calcutta.

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము

పండిత నోరి రామశాస్త్రిలవారి

క్షీరవర్ధని

తల్లిపాలను వృద్ధిచేయును

ఆయుర్వేద నిలయం, బెజవాడ.

సుఖమైన నిద్ర

శాస్త్రీయంగా కనిపెట్టినది "వెస్టక్" మేలుకొనియున్నవారికిగాని నిద్రపోతున్నవారికిగాని యిస్తే ఒక్కగంట బాగా నిద్రపడుతుంది. ఒకగంటకంటె ముందుగా మేలుకోవాలంటే "రెక్షన్" వాసన చూపాలి.

"వెస్టన్" ఒక బుడ్డి వెల రూ. 2/-
"రెక్షన్" ,, ,, ,, 2/-

మరా: - ఇవి వాడితే గుండె కేమి జబ్బు లేదు. యీవేళే వాడిచూడండి. 8.(2-94)

Western Medical Academy,
P B. 2, Rawalpindi.

జ్యోతిషము

5 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీళ్లు వేసి పంపిన దేవీమహిమచే ఫలితములనువ్రాసి మీ సీళ్లకవరు మరా పంపుటకు రు. 1-8-0. పండిత, నేమానిసోమేశశర్మ, శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, టెంపుల్ స్ట్రీట్, కాకినాడ.

కడుపులో గుడగుడగా వున్నదా?

కడుపులోని పేగులు పట్టుకొనునట్లు బాధా? శూలనొప్పివలని బాధా? ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా తక్షణమే శాంతి నిచ్చును

బిడ్డలకు కలుగు నొప్పులను తక్షణమే బాధ లేకుండా నయముచేయుటకు ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను మించిన ఔషధము వేరొకటి లేదని డాక్టర్ల అభిప్రాయము

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా బిడ్డయొక్క కడుపులోని, నొప్పి కలిగించు ఆమ్లమును (ఆసిడ్) విరిచివేసి తక్షణమే బాధ శాంతించునట్లు జేయును. ఈ దివ్యమైన ఆమ్ల నివారిణి అంత్రచలనమునకు గూడా వుపయోగించును. అంత్రములను మెల్లగా కదిపి సరియైన స్థితిలోనికి దెచ్చి జీర్ణకోశమును చక్కబరిచి ఆరోగ్యము నిచ్చు మంచిగుణము లీ మందులోగలవు.

ఫిలిప్సుమిల్కు ఆఫ్ మెగ్నీషియా పసిబిడ్డలకును ఎదుగుచున్న బిడ్డలకును పెద్దవాటికి గూడా శ్రేష్ఠమైనమందు. ప్రతియింటిలోను ఈ మందువలన అనేకమైన ముఖ్యోపయోగము లున్నవి. ఈ ఔషధము నుపయోగించు పూర్తి వివరములు ప్రతి సీసాతోను పంపబడును.

ఫిలిప్సు

మిల్కు ఆఫ్ మెగ్నీషియా

ఆమ్లమును విరిచి వినోదనమును కలిగించును.

M 1 V

హార్టు బ్రాండు రంగులు & యనేమిలు

39 సంవత్సరముల అనుభవ ఫలమేమనగా ఈ ఉన్నతమైన పాలిమార్ పెయింట్లు, హిందూదేశమున, హిందువులచే తయారు చేయబడినది. అనేక విధమైన రంగులలో దొరకును. రంగుకార్డులు కావలసిన వారికి పంపబడును.

Shalimar

పెయింటు, కలరు & వార్నిషు కంపెని లిమిటెడు
పోస్టు బాక్సు 136, మదరాసు

ఏజంట్సు:
మెసర్స్. శ్రీపాద నరసింహమ్ బ్రదర్స్, కాకినాడ, బెజవాడ, విశాఖపట్నము, అండ్ పాలకోల్

S.P.58

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thamba Chetty Street Madras.